76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18




# రాజధాని వార్తలు

Voice of Voiceless

Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI
ఏపీలో ప్రఖ్యాతిగాంచిన చింతలూరు ఆయుర్వేద వైద్యులు,
సంతానరాహిత్యంతో బాధపడుతున్న కుటుంబాల్లో పసిపిల్లల చిరునవ్వులు చిందిస్తున్న డాక్టర్
ph : 90329 90138, 93939 90138
email :dr.d.vishwanath@gmail.com
AYYAPPA AYURVEDIC SYNDICATE
Visakhapatnam

అమరావతి సంపుటి : 3 సంచిక 48, పేజీలు 4 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 20 - ఆదివారం 26 ఆగస్టు, 2018

వివరాలు 2లో...



ప్రజాస్వామ్య ప్రేమికుడు సోమనాథ్ చటర్జీ

వివరాలు 2లో...



ప్రచారం లేని కృషి

వివరాలు 3లో...



'మానవ సహిత వ్యోమనౌక' పాజెక్ట్ సారథి లలితాంబిక

వివరాలు 4లో...



పుత్రప్రేమకు పరీక్ష బక్రీద్

# ప్రకృతి విలయం

## రూ.500కోట్ల ప్రధాని సాయం

**దేవతల భూమిగా ఉన్న కేరళలో ప్రకృతి విలయతాండవం చేస్తోంది. ఎక్కడ చూసినా ఆర్తనాదాలు..సహాయం కోసం ఎదురుచూపులతో ప్రజలు అవస్తలు పడుతున్నారు. తెలుగు రాష్ట్రాలప్రభుత్వాలు తమవంతు సాయం అందిస్తున్నాయి.. ప్రధాని ఏరియల్ సర్వేకు కూడా అంతరాయం ఏర్పడుతోంది.. నటులు, బ్యాంకులు, పత్రికా సంస్థలు విరాళాలు సేకరిస్తున్నాయి.. విరాళాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది**



**తిరువనంతపురం :** రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి పినరయి విజయన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో కలిసి ఏరియల్ సర్వే నిర్వహిస్తున్నారు. అయితే భారీ వర్షాలతో ఏరియల్ సర్వేకు అంతరాయం కలుగుతోంది.గత 10 రోజులుగా కేరళ రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తుతోంది ఇప్పటికే వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లడమేగాక దాదాపు 300 మందికి పైగా మృతిచెందిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో మొత్తం 14 జిల్లాలు ఉండగా 13 జిల్లాల్లో వరద భీభత్సం సృష్టిస్తోంది. కాగా... మరో రెండు రోజులపాటు రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. 'ఇంతటి విపత్తును ఎన్నడూ చూడలేదని ముఖ్యమంత్రి పినరాయి విజయ్ తెలిపారు. లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేయాలంటూ ఇచ్చిన హెచ్చరికలను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిన మూడు లక్షల మందికి ప్రభుత్వం ఆహార పదార్థాలు పంపిణీ చేస్తోంది.శతాబ్ద కాలంలో కేరళలో ఎన్నడూ ఇంతటి వరద విపత్తు సంభవించలేదని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు."ప్రస్తుతం రాష్ట్రంలోని దాదాపు అన్ని డ్యామ్‌లూ తెరిచి ఉన్నాయి. చాలా వరకు నీటి శుద్ధి కేంద్రాలు వరదల్లో మునిగిపోయాయి. మోటార్లు పాడైపోయాయి" అని ఆయన తెలిపారు.ఓ డ్యామ్ నుంచి నీటిని వదిలేయడంలో తమిళనాడు ప్రభుత్వం విఫలమవ్వడం వల్ల పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారిందని ఆయన అన్నారు.ప్రస్తుతం 1500 అత్యవసర సహాయక కేంద్రాల్లో 2,23,000 మందికి పైగా ఆశ్రయం పొందుతున్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు.రోడ్లు చెరువులయ్యాయి రాష్ట్ర వాణిజ్య రాజధాని నగరం కోచి నీటిలోనే ఉంది. పర్యాటకానికి పేరుగాంచిన ఈ రాష్ట్రంలో అనేక చోట్ల రోడ్లు, రైలు మార్గాలు దెబ్బతిన్నాయి.వరదలతో తీవ్రంగా నష్టపోయిన కేరళను కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని ప్రధాని మోడీ, హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు.రాష్ట్రంలోని మొత్తం 14 జిల్లాల్లో పాఠశాలలు మూసివేశారు. భద్రతా కారణాల దృష్ట్యా కొన్ని జిల్లాల్లో పర్యాటకులను నిషేధించారు.

ఆర్మీ, నౌకాదళం, కోస్టల్ గార్డు, ఎన్‌డీఆర్ఎఫ్ వాలెంటీర్లు సహాయ కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. రెండు రోజుల్లో 150 మంది గాయాలపాలయ్యారని అధికారులు తెలిపారు. నీళ్లలో శవాలు తేలుతున్నాయని, మూడు శవాలు పత్తనంతిట్టలోనూ, మరో నాలుగు ఇందుక్కిలోను కనిపించాయన్నారు. వరదలో చిక్కుకున్న వేలాది మంది ఆహారం, నీళ్లు అందక అలమటిస్తున్నట్లు సోషల్ మీడియాలో ఫొటోలు వస్తున్నాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు 1,568 వరద సహాయక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు.

రాష్ట్రంలో సంభవించిన ప్రకృతి విధ్వంసానికి ఇప్పటివరకు రూ. 8,316కోట్ల నష్టం వాటిల్లింది. 2,00,000 మంది సహాయక శిబిరాల్లో తలదాచుకున్నారు.10 వేల కిమీ పెద్దా, చిన్నా రోడ్లు కొట్టుకుపోయాయి. 444 గ్రామాలు నీటిలో ఉన్నాయి.

### తెలుగు రాష్ట్రాల సాయం

వరదలతో అతలాకుతలమైన కేరళకు తెలంగాణ రాష్ట్రం తరఫున ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 25 కోట్ల తక్షణ సాయం ప్రకటించారు. వరదల వల్ల నీరు కలుషితం అవుతున్నందున నీటిని శుద్ధి చేసేందుకు రూ.2.5 కోట్ల విలువైన ఆర్వో యంత్రాలను కేరళకు పంపాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.10 కోట్ల సాయం ప్రకటించారు. వస్తు రూపేణా,

- మిగతా 4 లో

# రైతులకు ఊరట

**రాజధాని వార్తలు, అమరావతి :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. దీంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. వర్షాలు కురవడంతో అన్ని పంటలు జీవం పోసుకుంటున్నాయి.

అల్పపీడనం ప్రభావంతో మరో మూడు, నాలుగు రోజులు ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచిస్తోంది. మూడు వారాలుగా వాన జాడలేని జిల్లాలకు ఈ వర్షాలు వరప్రసాదంగా మారాయి. ఖరీఫ్ సీజన్ కింద వేసిన పత్తి, కంది, మినుము వంటి మెట్టపైర్లు జీవం పోసుకుంటున్నాయి. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా వరిసాగుకు అనువైన

### వర్షాలతో చిగురిస్తున్న ఆశలు

వాతావరణం ఏర్పడింది. డెల్టాల్లో రైతులు వరి నాట్లలో నిమగ్నమయ్యారు. జొన్న, మొక్క జొన్న పైర్లకు ఈ వర్షాలు బాగా మేలు చేస్తాయని వ్యవసాయ అధికారులు అంటున్నారు.

**పంటలకు మేలు చేసే వర్షాలు..**

మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాలు మెట్ట పైర్లకు జీవం పోసినట్లయింది. సుమారు నెల రోజులకు పైగా వర్షం కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. పలు ప్రాంతాల్లో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఈ తరుణంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రైతుల్లో ఆనందం వెల్లువిరుస్తోంది. ప్రధానంగా బోర్ల క్రింద ఆధారపడి సాగు చేసిన పత్తి, మిరప, వర్షాధారంగా వేసిన మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, కంది తదితర పంటలకు ప్రయోజనం చేకూరనుంది. జిల్లాలో 70 శాతం విస్తీర్ణంలో వానకాలం పంటలు సాగవుతున్నాయి. జిల్లాలో కొన్నిమండలంలో సగటు వర్షపాతం నమోదు కాగా కొన్ని మండలాల్లో అంతకు తక్కువగా వర్షపాతం నమోదవగా, మరికొన్ని మండల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. అయితే వానలు పూర్తి స్థాయిలో మాత్రం కురవని లోటు గత వారం నుంచి కురిసిన వర్షాలతో తీరినట్లయింది. సాగులో ఉన్న పంటలకు మేలు కలగడంతో పాటు ఇంకా విత్తుకోని రైతులు కంది, పత్తి వంటి పంటలు విత్తుకోవచ్చు. మొత్తం మీద వారం రోజులుగా కురిసిన వర్షం పంటలను గట్టెక్కించినట్లు అయింది.



జిల్లాలో అత్యధికంగా కాకుమానులో 34.2 మండలంలో సెంటీ మీటర్ల వర్షం పడగా,

- మిగతా 2 లో


## రాజనీతిజ్ఞుడు, దార్శనికుడు, అజాత శత్రువు అటల్‌జీ ఘన నివాళి



**రాజధాని వార్తలు డెస్క్ :** భరత జాతి ముద్దుబిడ్డ, భారతరత్న భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ(93) గురువారం (ఆగస్టు 16న) శాశ్వతంగా వీడ్కోలు తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం వారం రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించింది. ఆంధ్రప్రదే శ్‌లో కూడా వారం పాటు సంతాప దినాలు. యావత్‌భారతావని కన్నీటితో వీడ్కోలు పలికింది. లక్షల అభిమానుల కన్నీటి మధ్య వాజ్‌పేయీ పార్థివ దేహం నకు ప్రభుత్వ లాంఛనాల మధ్య దత్త పుత్రిక నమితా భట్టాచార్య శనివారం సాయంత్రం 4.56కు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అటల్ బిహారీ అమర్‌రహే అనే నినాదాలు ఆకాశాన్నంటుతుండగా అటల్‌జీకి చితికి ఆమె నిప్పంటించారు. ఉత్తర్ ప్రదేశ్ నదులలో వాజ్‌పాయి అస్థికల నిమజ్జనం చేయనున్నారు. గురువారం సాయంత్రం ఎయిమ్స్‌లో తుది శ్వాస విడిచిన వాజ్‌పేయి పార్థివ దేహాన్ని అదే రోజు రాత్రి డిల్లీ లోని కృష్ణమీనన్‌మార్గ్‌లోని ఆయన నివాసం కు తరలించారు. శుక్రవారం ఉదయం వరకు అక్కడే ఉంచారు. తర్వాత అక్కడినుంచి భాజపా ప్రధాన కార్యాలయానికి తరలించారు. మధ్నాహ్నం ఒంటిగంట వరకు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా ముఖ్యమంత్రులు, పార్టీ కార్యకర్తలు, సామాన్యులు నివాళులు అర్పించారు. అక్కడి నుంచి మధ్యాహ్నం అంతిమయాత్ర ప్రారంభమయింది. యమునానదీ తీరంలోని రాష్ట్రీయ స్మృతిస్థల్‌కు సైనిక లాంఛనాల మధ్య పూలతో అలంకరించిన క్యారేజ్‌పై పార్థివదేహాన్ని ఉంచి సైనికవాహనంలో తరలించారు. వాజ్‌పాయికి నివాళిగా ప్రధాని నరేంద్రమోదీ అంతిమయాత్ర వాహనం వెంటే సుమారు 7కి.మీ నడుచుకుంటూ వెళ్లారు. ఒక ప్రధాని అంతిమ యాత్రలో రక్షణ కవచాన్ని పట్టించుకోకుండా పాదయాత్రలో పాల్గొనడం ఇదే ప్రథమం. త్రివిధ దళాధిపతులు, రక్షణమంత్రులు, లోక్‌సభ స్పీకర్, ప్రధానమంత్రి, ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి, విదేశీ ప్రతినిధులు తదితరులు ప్రొటోకాల నిభందనల ప్రకారం నివాళులు అర్పించారు. పార్థివదేహంపై కప్పిన మువ్వన్నెల జెండాను సైనిక లాంఛనాల ప్రకారం తొలగించి ఆయన మనుమరాలు నీహారికకు జాతి గౌరవంగా తుది బహుమతిగా అప్పగించారు. అనంతరం చందనపుచెక్కలతో పేర్చిన చితిపైకి చేర్చి వేదమంత్రాల మధ్య హిందూ సంప్రదాయం ప్రకారం అగ్నితో అంత్యేష్టిసంస్కారం నిర్వహించారు. సైనికులు తుపాకి వందనం సమర్పించారు. ఆ సమయంలో పలువురు అభిమానులు, ప్రజలు కన్నీటిని తుడుచుకుంటూ కనిపించారు. ప్రధాని మోదీ విషాద వదనంతో కనిపించారు.సైనికులు అంతిమ ధ్వనిని పలికించగానే ప్రముఖులంతా లేచి నిలబడి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

- మిగతా 2 లో





నయాగర ఫాల్స్

# విదేశాల్లో త్రివర్ణ పతాక రెపరెపలు

**భా**రత దేశ 72వ స్వాతంత్ర్య దినోత్సవం విదేశాల్లో కూడా ఘనంగా జరిగింది. అమెరికాలోని ఎంపైర్ స్టేట్ బిల్డింగ్, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నయాగర ఫాల్స్ దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫాలు త్రివర్ణ పతాక రంగులతో మిలమిల మెరిశాయి. న్యూయార్క్ మిడ్‌టౌన్ 1,454 అడుగుల ఎత్తైన 102 అంతస్తుల ఆకాశహర్మ్యానికి కాషాయం, తెలుపు, ముదురు పచ్చరంగులతో అలంకరించారు.

- మిగతా 2 లో

ఎంపైర్ స్టేట్ బిల్డింగ్,

## వాజ్‌పాయ్ అంత్య క్రియలు నిర్వహించిన దత్త పుత్రిక

**మనవరాలికి సైన్యం తుది కానుక**

సనాతన హిందూ సాంప్రదాయాలకు భారతీయ జనతా పార్టీ ప్రాముఖ్యం ఇస్తుందనే ప్రచారాలకు భిన్నంగా మహిళలకూ సమాన అవకాశాలు ఉన్నాయని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్



వాజ్‌పేయి మనువరాలికి త్రివర్ణ పతాకం అందజేత




- మిగతా 2 లో

## పాకిస్థాన్ ప్రధానిగా ఇమ్రాన్ ఖాన్

**ఢిల్లీ :** మాజీ క్రికెటర్, పాకిస్థాన్ తెహ్రీక్ ఈ ఇన్సాఫ్ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ పాకిస్థాన్ ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి భారత మాజీ క్రికెటర్, పంజాబ్ మంత్రి నవజ్యోత్ సింగ్ సిద్ధూ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిద్ధూ తన స్నేహితుడు ఇమ్రాన్‌కు శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక కానుక అందించారు.

సిద్ధూతో పాటు మాజీ క్రికెటర్లు కపిల్‌దేవ్, సునీల్ గావస్కర్‌కు ఇమ్రాన్ ఖాన్ ఆహ్వానాలు పంపారు. సిద్ధూ మాత్రమే మొదటి నుంచి తాను ఇమ్రాన్ ఖాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరవుతానని చెబుతూ వచ్చాడు. ఈ నేపథ్యంలో ఒక రోజు ముందుగానే, శుక్రవారం సిద్ధూ పాక్ చేరుకున్నాడు. తన స్నేహితుడికి సిద్ధూ కశ్మీరీ శాలువాను కానుకగా ఇచ్చి శుభాకాంక్షలు తెలిపాడు. పాక్ మాజీ క్రికెటర్లు రమీజ్ రాజా, వసీం అక్రమ్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.1952లో జన్మించిన ఇమ్రాన్ 1971లో పాక్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. 88 టెస్టులు,



175 వన్డేలాడిన అతడు 1992లో క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. 1992లో ఇమ్రాన్ ఖాన్ సారథ్యంలోనే పాక్ తొలి ప్రపంచకప్‌ను అందుకుంది. ఫైనల్లో ఇంగ్లాండ్‌ను ఓడించి పాక్ ప్రపంచకప్‌ను ముద్దాడింది.

# రాహుల్ గాంధీ పర్యటన

## కాంగ్రెస్సు శ్రేణులలో రెట్టింపైన ఉత్సాహం



**రాజధాని వార్తలు హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ పై రాహుల్ ప్రసంగాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారని నాయకుల వివరణ ఇచ్చారు. తెలంగాణా శాసనసభ గడువుకు ముందే ఈ ఏడాది చివరలో శాసనసభకు ఎన్నికలు జరగనున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతున్న తరుణంలో కాంగ్రెస్సు అధ్యక్షుడు రాహుల్ గాంధీ తెలంగాణా పర్యటనకు వచ్చారు. హైదరాబాద్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్సు కార్యకర్తల సమావేశంలోనే కాక పారిశ్రామిక వేత్తలతో, విద్యావంతులైన నిరుద్యోగ యువతరం ప్రతినిధుల సమావేశంలో కూడా పాల్గొన్నారు. రాహుల్ ప్రసంగాలు తెలంగాణా

- మిగతా 3 లో

## రాజధాని వార్తలు కలం

# ప్రియతమ నాయకులకు వీడ్కోలు

ఈ ఏడాది మరీ ముఖ్యంగా ఆగస్టునెలలో రాజకీయ ఉద్దండులైన ముగ్గురిని పోగొట్టుకున్నాము.. మొదట తమిళనాడు ద్రవిడ పోరాట ఉద్యమనేత కరుణానిధిని మనం పోగొట్టుకుంటే.. ఈనెల 13న పార్లమెంటు వ్యవస్థకు ఎనలేని గౌరవమర్యాదలను తెచ్చిపెట్టిన పార్లమెంటేరియన్ సోమనాథ్ చటర్జీని పోగొట్టుకున్న భారతీయులు ఇంకా తేరుకోక ముందే కవి, సున్నిత హృదయుడు రాజధర్మం పాటించే అటల్‌బీహారీ వాజ్‌పేయిని పోగొట్టుకోవడం జాతికి తీరని లోటు..

పీవీ నర్సింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు జరిగిన బాబ్రీమసీదు విధ్వంసం ఆయనకు మచ్చగా మిగిలిపోగా, వాజ్‌పేయి అధికారంలో ఉండగా జరిగిన గోధ్రా అల్లర్లు, గుజరాత్ ఊచకోత ఆయనకు ఆవేదనను, కళంకాన్ని ఆపాదించాయి. ఆ సమయంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోడీ రాజీనామా చేయాలని ఆయన కోరుకోవడమే కాకుండా దానికి ఆయన కట్టుబడి ఉన్నప్పటికీ, సీనియర్ నేత ఉపప్రధాని ఎల్‌కే అద్వానీ వల్ల వాజ్‌పేయి సర్దుకు పోవాల్సి వచ్చింది. అలాంటి విపత్కర సమయంలో ఆదుకున్న ఎల్‌కే అద్వానీపై ప్రధాని నరేంద్రమోడీకి ఉన్న గౌరవం తెలిసిందే.. ఆయన నమస్కారాలు పెడుతున్నా కనీసం చూడకుండా వెళ్లిపోయారు మోడీ... దీంతో ఆయనకు పార్టీ సీనియర్లంటే గౌరవాభిమానాలు లేవని సోషల్ మీడియాలో విమర్శలు వెలువ సాగుతున్న తరుణంలో వాజ్‌పేయి శవపేటిక పక్కన నడిచి ఆయన తనపై వస్తున్న విమర్శలను తగ్గించుకునే ప్రయత్నం చేశారు. ఏదిఏమైనా వాజ్‌పేయి అంత్యక్రియలను కేంద్ర ప్రభుత్వం అత్యంత ఘనంగా చేశారన్నది మాత్రం నిజం.. అయితే మనకున్న ఒకేఒక్క ప్రధాని పీవీ నర్సింహారావుకు ఆయన పార్టీయే అత్యంత కిరాతకంగా వ్యవహరించి ఆయనను కనీసం ఢిల్లీ ప్రజలు సందర్శించే అవకాశం కూడా ఇవ్వకపోవడం వాజ్‌పేయి అంత్యక్రియలను తిలకించిన ప్రతి ఒక్కరికీ వేదనను కలిగించింది. అందరి ప్రధానులకు ఢిల్లీలో సమాధులు ఉండగా, దేశాన్ని ముందుకు నడపాలని, విద్యాఉద్యోగాలు కల్పించి నిరుద్యోగాన్ని తరిమికొట్టాలన్న తాపత్రయంలో ప్రపంచ సరళీకరణకు తలొగ్గి, ఈనాటి క్యాంపస్ సెలక్షన్లకు బాటలు వేసిన ఆయనకు మాత్రం చివరిరోజుల్లో కేసుల్లో ఇరికించి, కోర్టులు చుట్టూ తిప్పడమే కాకుండా అంత్యక్రియల్లో కూడా అవమానకరంగా వ్యవహరించడం తెలుగు ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రస్తుత ఉపరాష్ట్రపతి చొరవతీసుకొని ఆయన సమాధిని ఢిల్లీలో నిర్మింపచేశారు. నిజానికి పీవీనరసింహారావు చైనాను అభివృద్ధి తీరును చూసి సరళీకరణకు బాటలు వేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వాలు రక్షణ శాఖతో సహా అన్ని శాఖలను ప్రైవేటు పరం చేసి ప్రజల భవిశ్యత్‌కు భరోసాలేకుండా చేస్తున్నారు.

వాజ్‌పేయి, సోమనాథ్ చటర్జీలు సిద్ధాంతాల పేరుతో పరిమితిని విధించుకోలేదు. వాజ్‌పేయి ప్రప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను ఎంతగా ఆరాధించారో.. ఆయన కుమార్తె ఇందిరాగాంధీని కూడా అంతే గౌరవంగా చూసేవారు.. పాకిస్థాన్, బంగ్లాలతో జరిపిన యుద్ధాలలో ఆమెను దుర్గాదేవిగా స్తుతించారు. అప్పటికి ఆయన జనసంఘ్ నేతగా ఉన్నారు.

కాశ్మీరులో శాంతికోసం సరిహద్దు పాకిస్తాన్‌తో స్నేహహస్తం అందించడంలో ఆయనకు ఆయనే సాటి. ఆయన హయాంలో వెంట్రుక వాసిలో చర్చలు వాయిదా పడ్డాయికాని, లేకుంటే ప్రస్తుతం మనకు పొరుగు దేశంలో అంత ఉద్రిక్త పరిస్థితి ఉండేదికాదని రాజకీయ మేధావులు అభిప్రాయం. మొఘల్ హయాంలో షేర్‌షా తర్వాత రోడ్ల విస్తరణను చేపట్టింది మాత్రం వాజ్‌పేయినే ..స్వర్ణచతుర్భుజి ప్రాజెక్టుతో దేశవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేపట్టారు. టెలికమ్యూనికేషన్, రవాణా రంగంలో ఆయన చేసిన కృషి మరువలేనిది..వాజ్‌పేయి హయాంలో 1998 మే 11 , 13ల్లో రెండుసార్లు అణుపరీక్షలు నిర్వహించి మనసత్తాను చాటారు.అప్పటినుంచి మే 11ను జాతీయ సాంకేతిక దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఆయన మృతికి సంతాపంగా అమెరికా, రాష్యాలతోపాటు పలు ప్రపంచ నాయకులు సంతాప సందేశాలు పంపారు. మారిషస్ ప్రభుత్వం తమ దేశంకోసం కూడా ఆయన కృషిచేశారని ఆయన గౌరవార్థం భారతీయ జెండాతోపాటు మారిషస్ జెండాను కూడా అవగతం చేశారు. వాజ్‌పేయి దృష్టిలో మరణం అంటే

జననం-మరణం నిరంతర ప్రదక్షిణం
జీవితం దేశదిమ్మరుల గుడారం
ఈరోజు ఇక్కడ, రేపు అనేది ఉందా
ఉదయం ఎక్కడో ఎవరికి తెలుసు...

"మీరు ఎంత టైం Facebookలో,
వాట్సాపులో, ట్విట్టర్లో ఉంటారో...
నేను కూడా అంతే టైం Flipkartలో,
Amazonలో షాపింగ్ చేస్తాను ఇక మీ ఇష్టం"
అని భర్తకి స్వీట్ వార్నింగిచ్చిన భార్య,
మరుసటి రోజు తన ఫోను అమ్మేసి
కాయిన్ బాక్స్ కొనుక్కున్న భర్త!!

## మాజీ ఎంపీ చెన్నుపాటి విద్య కన్నుమూత



**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** విజయవాడ మాజీ పార్లమెంటుసభ్యురాలు చెన్నుపాటి విద్య (84)కన్ను మూశారు. శనివారం తెల్లవారుజామున 4 గంటలకు గుండెపోటుతో ఆమె మృతి చెందినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. చెన్నుపాటి విద్య ప్రముఖ హేతువాది గోపరాజు రామచంద్రరావు(గోరా) సరస్వతి దంపతుల కుమార్తె. 1934 జూన్ 5న విజయనగరంలో ఆమె జన్మించారు. వాసవ్య మహిళా మండలి స్థాపన సమయంలో అష్టకష్టాలూ పడాల్సి వచ్చినా.. ఆ తరువాత ఆమె ఉన్నత శిఖరాలను అధిరోహించారు. వాసవ్య మహిళా మండలి ద్వారా మహిళా సంక్షేమం, అభ్యుదయానికి ఎంతో కృషి చేశారు.ఈస్థాయి ఈస్థాయి గుర్తింపు పొందిన మహిళా నేత చెన్నుపాటి విద్యనే అని చెప్పవచ్చు. భారత జాతీయ కాంగ్రెస్ తరఫున విజయవాడ పార్లమెంట్ నుంచి విద్య రెండు సార్లు లోక్‌సభ ఎంపీగా గెలిచారు. అనతికాలంలోనే కాంగ్రెస్ పార్టీలో ఎదురు లేని మహిళా నేతగా, విజయవాడ ఎంపీగా ఎదగడం ఆమెను ప్రజలకు మరింత చేరువ చేశాయి.ఈస్థాయి గుర్తింపు పొందిన మహిళా నేత చెన్నుపాటి విద్యనే అని చెప్పవచ్చు. వాసవ్య మహిళా మండలి ద్వారా మహిళా సంక్షేమం, అభ్యుదయానికి ఎంతో కృషి చేశారు. ఎంపీ టికెట్ ఇచ్చిన ఇందిరా తన తండ్రి నుంచి అభ్యుదయ భావాలను, క్రమశిక్షణను అలవర్చుకున్నట్టు విద్య ఎప్పుడూ చెప్పేవారు. నాన్న సలహా మేరకే మహిళా మండలిని ఏర్పాటు చేసినట్టు ఆమె ఓసారి వెల్లడించారు. విద్య సేవలను గుర్తించిన ఇందిరాగాంధీ 1979లో తొలిసారి పార్లమెంట్ ఎన్నికల కోసం విజయవాడ టిక్కెట్‌ను విద్యకు కేటాయించారు. 1980 నుంచి 1984 వరకు మొదటిసారి, 1989 నుంచి 1991 వరకు రెండోసారి లోక్‌సభ ఎంపీగా తన బాధ్యతలను నిర్వర్తించారు. విద్య విశాఖపట్నం ఆంధ్రయూనివర్సిటీలో సోషల్ సైన్స్‌లో పీజీ చేశారు. ఆమెకు ఫిల్టర్‌కాఫీ అంటే చాలా ఇష్టం

**కేశినేని సంతాపం**

మాజీ పార్లమెంటు సభ్యురాలు చెన్నుపాటి విద్య భౌతికకాయానికి ప్రస్తుత ఎంపీ కేశినేని నాని నివాళులర్పించారు. విద్య శనివారం ఉదయం మృతిచెందారు. ఆమె రెండుసార్లు విజయవాడ పార్లమెంటు సభ్యురాలిగా ఎన్నికయ్యారు. కాగా... విద్య మృతివార్త తెలుసుకున్న ఎంపీ కేశినేని నానితోపాటు పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు ఆమె భౌతికకాయానికి నివాళులర్పించి, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ప్రజాస్వామ్య ప్రేమికుడు సోమనాథ్ చటర్జీ

ప్రజాస్వామ్య విలువ కోసం అహరహం కృషిచేసిన రాజకీయ దురందరుడు సోమనాథ్ చటర్జీ. 10 సార్లు లోక్‌సభకు ఎన్నికైన రాజకీయ ఉద్దండులలో సోమనాథ్ ఒకరు. బీజేపీనేత అటల్ బీహారీ వాజ్‌పేయి, కాంగ్రెస్‌నేత పీఎం సయీద్‌లు 10 సార్లు, సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి కీశే. ఇంద్రజిత్ గుప్తా 11సార్లు లోక్ సభకు ప్రాతినిధ్యం వహించారు. 89 ఏళ్ల సోమనాథ్ కోల్‌కత్తాని ఒక ప్రైవేటు ఆసుపత్రి,లో చికిత్స పొందుతూ ఈ నెల 13న తుదిశ్వాస విడిచారు.



నిర్మలా చంద్ర చటర్జీ, తల్లి బీనాపాణి దేవి దంపతులకు అసోంలోని తేజ్‌పూర్‌లో 1929జూలై 25న జన్మించారు. ఆయన తండ్రి పేరొందిన హైకోర్టు లాయర్, మేధావి కావడంతో ఆయన జీవితం కలకత్తాతో సాగింది. అక్కడే ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం జరిగింది.1950లో ఆయన కేంబ్రిడ్జిలో బీఏ చేశారు. ఆపై లండన్‌లో బారిస్టర్ విద్య అభ్యసించారు. కోల్‌కతా హైకోర్టులో ప్రాక్టీసు చేశారు. ఈ నాటి పేరొందిన జడ్జిలు, లాయర్లంతా ఆయన శిష్యులే..

సోమనాథ్ తండ్రి నిర్మలా చంద్ర చటర్జీ కాంగ్రెస్ రాజకీయాలకు వ్యతిరేకంగా క్రియాశీలక రాజకీయాల్లో ఉంటూ ఆల్ ఇండియా హిందూ సభకు వ్యవస్థాపకుల్లో ఒకరిగా, అధ్యక్షులుగా పనిచేశారు. 1948లో జవహర్‌లాల్ నెహ్రూ దేశంలో కమ్యూనిస్టు పార్టీని నిషేధించినప్పుడు చాలా మంది కమ్యూనిస్టు నాయకులు అరెస్టయ్యారు. ఆ సమయంలో హిందూ సభకు చెందిన వాడిగా కాకుండా మానవతా వాదిగా ముందుకొచ్చిన నిర్మలా చంద్ర వారి హక్కుల పరిరక్షణ కోసం పోరాడటమే కాకుండా ఆల్ ఇండియా సివిల్ లిబర్టీస్ యూనియన్ ను స్థాపించారు. ఆయన తండ్రిలోని స్వతంత్ర భావాలను అలవరచుకున్న సోమ్‌నాథ్ రాజకీయాల్లో ఆజాద శత్రువుగా ఉంటూ, అన్ని వర్గాల ప్రయోజనాలను కాపాడగలిగారు.

ఆయన రాజకీయ ప్రస్థానం మితవాదంతో ప్రారంభించినప్పటికి అనతి కాలంలోనే కమ్యూనిస్టు పార్టీలో కీలక నేతగా ఎదిగారు. అయినా పిడివాదం, కరడుకట్టిన కమ్యూనిజానికి ఆయన పూర్తిగా వ్యతిరేకం. భావ వైరుధ్యం పేరుతో కొందరిని ఆగర్భ శత్రువులుగా చూడటం ఆయనకు ఇష్టం ఉండదు. 1952లో జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ మద్దతుతో ఆయన ప్రప్రథమంగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1963లో కమ్యూనిస్టు పార్టీ నుంచి ఎన్నికయ్యారు. ఆయన కుడి నుంచి ఎడవమైపుకు ప్రయాణించారని భారతీయ జనసంఘ్ స్వీయ చరిత్ర రచయిత, చరిత్రకారుడు అమెరికన్ దౌత్యవేత్త క్రైగ్ బాక్స్‌టర్ వ్యాఖ్యానించాడు.

సోమ్‌నాథ్ భార్య రేణు చటర్జీ కాగ, వారికి ఒక కుమారుడు ప్రతాప్ చటర్జీ, అనురాధ, అనుషిల్లా అనే ఇద్దరు కూతుర్లు ఉన్నారు. 1996లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డు, 2013లో భారత్ నిర్మాణ్ అవార్డు, లివింగ్ లెజెండ్ అవార్డు అందుకున్నారు. ఇప్పటివరకు పనిచేసిన స్పీకర్లలో సోమనాథ్ చటర్జీ అత్యుత్తమ వ్యక్తిగా గుర్తుండి పోతారు. ఆయన పాటించిన పార్లమెంటు విలువలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా ఉంటాయనడంలో సందేహం లేదు.

బెంగాల్ సీపీఎం నేత ప్రమోద్‌దాస్‌గుప్తా బీజేపీతో సహా అన్ని రాజకీయ పార్టీలతో సమాన ప్రధాన్యత ఇవ్వాలని ఆయనకు ఆదేశించడాన్ని జీవితాంతం పాటించారు. 50 ఏళ్ల సీపీఎం చరిత్రలో ప్రొటెం స్పీకర్ నుంచి ఏకగ్రీవంగా స్పీకర్‌గా ఎన్నికయ్యారు. సమాఖ్య విధానం, కేంద్రం, రాష్ట్రాల మధ్య సంబంధాలపై చర్చ జరిగితే ఆయనే గుర్తుకు వస్తారని ఇరా షెహయాన్ తెలిపారు. స్పీకర్‌గా ఆయన సభలో మాట్లాడే అవకాశం లేనప్పటికీ సభా విలువలపై మాత్రం ఆయన వ్యాఖ్యాలు స్ఫూర్తిదాయకం అని గతేడాది మృతి చెందిన షెహయాన్ చెబుతుండేవారు.

జ్యోతిబసు 102వ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేవలం కమ్యూనిస్టులు మాత్రమే ప్రజాస్వామ్య పార్లమెంటరీని అత్యున్నతంగా నిర్వహించాగలరని తెలిసేలా స్పీకర్ పదవికి వన్నె తేవాలని ఆయనను కోరారని గుర్తు చేసుకున్నారు. 2008లో అమెరికాతో అణు ఒప్పందాన్ని కమ్యూనిస్టులు వ్యతిరేకించారు. అంతేకాదు వారి ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేసి యూపీఏ 1కు మద్దతు ఉపసంహరించుకోవడంతో పాటు ఆయనకు రాజీనామా చేయాలని కోరారు. స్పీకర్ ఏ పార్టీకి చెందని వారుగా తటస్తులుగా ఉంటారని అందువల్ల రాజీనామా చేయనక్కర్లేదని సోమనాథ్ నిష్కర్షగా వెల్లడించారు. దీంతో పార్టీ ఆయకు బహిష్కరించింది. 2011 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ఆయన ప్రచారం చేయలేదు. పార్టీలోని సీతారాం ఏచూరి వంటి వారు ఆయనను మళ్లీ పార్టీలోకి తీసుకు వద్దమన్న ప్రయత్నాలు ఫలించలేదు. ఆయన స్వీయ చరిత్ర 'కీపింగ్ ద ఫెయిత్ మెమొరీస్ ఆఫ్ పార్లమెంటేరియన్' అందరి మన్ననలు అందుకుంది.

### సీపీఎంను అడ్డుకున్న సోమ్‌నాథ్ కుమారుడు

సోమనాథ్ పార్థివదేహాన్ని సీపీఎం ఆఫీసుకు తీసుకెళ్లటానికి వచ్చిన వామపక్ష ఫ్రంట్ బిమన్ బసును ఇంటి వద్ద చూసిన ఆయన కుమారుడు ప్రతాప్ చటర్జీ ఉగ్రడయ్యాడు. ఎందుకొచ్చావ్ ఇక్కడికని గట్టిగా అరిచాడు.. అంతేకాదు మానాన్న బ్రతికున్నాళ్లూ రక్తమాంసాలు పిండుకు తిన్నారని దుయ్యబట్టారు. 2008లో ఆయనను పార్టీ నుంచి బహిష్కరించినప్పుడు నాన్న కన్నీరు పెట్టుకున్నారని ఆయన కూతురు అనుషిల్లా వివరించారు. ఇప్పటి నుంచి పంజరం నుంచి బయట పడ్డ పక్షిలా హాయిగా ఉండవచ్చని ఆయనను ఓదార్చానన్నారు. ఆయన పార్థివ దేహాన్ని పార్టీ సీపీఎం ఆఫీసుకు తీసుకెళ్లటానికే కాదుకదా.. దేహంపై పార్టీ జెండాను కప్పడానికి కూడా వారు ఒప్పుకోలేదు. ఆయన కేవలం మా కుటుంబానికి చెందిన వ్యక్తే ఎలాంటి పరిస్థితుల్లోనూ పార్టీకి చెందదని తెగేసి చెప్పారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి సూర్జకాంత మిశ్రా మాట్లాడుతూ సోమనాథ్ చటర్జీ పార్టీకంటే గొప్పవారన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం నాలుగేళ్ల తర్వాత ఆయన ఆపార్టీలో చేరారని అలాంటి వారిని బహిష్కరించడం ఎంతదారుణమని వాపోయారు.

- ఖాన్

# అసాధారణ పార్లమెంటేరియన్

## సోమనాథ్ ఛటర్జీకి నాయకుల ఘన నివాళి

**న్యూఢిల్లీ :** లోక్‌సభ మాజీ స్పీకర్ సోమనాథ్ ఛటర్జీకి పార్టీలకతీతంగా నాయకులంతా ఘనంగా నివాళి అర్పించారు. భారత రాజకీయాల్లో అసాధార ణమైన పార్లమెంటేరియన్‌గా సోమనాథ్‌ను అభివర్ణించారు. భారత రాజకీయాలకు ఆయన గొప్ప దార్శనికుడని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. 'మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఆయన ఉన్నత శిఖరాలను తీసుకెళ్లారు. పేదలు, అణగారిన వర్గాల వాణిని బలంగా వినిపించారు' అని మోడీ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఛటర్జీ కుటుంబానికి, ఆయన మద్దతుదారులకు సానుభూతి ప్రకటించారు. రాష్ట్రపతి రమ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు సంతాపం తెలిపారు. సోమనాథ్‌ను ఓ వ్యవస్థగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ కీర్తించారు. పార్టీలకు అతీతంగా పార్లమెంటేరియన్లు అందరికీ ఆయన గొప్ప గౌరవనీయులని తెలిపారు. సోమనాథ్‌ను రాజ్యాంగ పరిరక్షడిగా సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కొనియాడగా, పేదలు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, ప్రజాస్వామ్యం, లౌకికవాదం పరిఢవిల్లాని జీనితాంత కోరుకున్న గొప్ప నాయకుడు సోమనాథ్ అని సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి కొనియాడారు. సోమనాథ్ గొప్ప పార్లమెంట్‌రియన్ అని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా నివాళి అర్పించారు. సుదీర్ఘకాలం సభ్యుడిగా పార్లమెంటరీ సంప్రదాయాలకు ఆయన ప్రాణం పోశారని కీర్తించారు. ఆయన గొప్ప మానవతా వాది.గొప్ప పార్లమెంటేయన్. తెలివిగా లోక్‌సభను ఆయన నడిపిన తీరు అమోఘమని మాజీ ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ శ్రద్ధాంజలి ఘటించారు. లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ రక్షణమంత్రి నిర్మలా సీతారామన్, కాంగ్రెస్ నేత పి.చిదంబరం, ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రు చంద్రబాబు, కె.చంద్రశేఖరరావు, ఇతర పార్టీల నేతలు ఆయనకు సంతాపం ప్రకటించారు.

# ప్రచారం లేని కృషి

'కృషి వుంటే మనుషులు రుషులవుతారు మహా పురుషులవుతారు' అని ఓ సినీ గేయం ఉద్బోధిస్తుంది. బీహార్ కు చెందిన ఆనంద్ కుమార్ ఇదే కోవకు చెందుతాడు. అయితే ఇతగాడి గురించి డిస్కవరీ ఛానల్ ఒక గంట ప్రోగ్రాం ప్రసారం చేసేవరకు,, టైం మేగజైన్ ఒక కధనాన్ని ప్రచురించేవరకు, దాన్ని చదివిన ఆనాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా తన ప్రతినిధిని పాట్నా పంపి వివరాలు ఆరా తీసేవరకు ఈ ఆనంద్ కుమార్ ఎవరో బీహార్ బయట భారత దేశానికి తెలియదు. అదే చిత్రం. పేరు ఆనంద్ కానీ అతడి జీవితంలో ఆనందం తక్కువే. నిరుపేద కుటుంబం. బాగా చదువుకోవాలనే ఆరాటం. కానీ చదివించలేని పేద కుటుంబ నేపధ్యం. గణిత శాస్త్ర మేధావి రామానుజం అతడి రోల్ మోడల్. ఒకరకంగా ఆయనకు ఏకలవ్య శిష్యుడు. రామానుజం మాదిరిగా కేంబ్రిడ్జ్ లో చదువుకోవాలనే కోరిక తీరకపోయినా తనలాగా కలలు కనే కటిక పేద విద్యార్ధుల కలలు మాత్రం తన కృషితో నిజం చేసాడు. కుటుంబానికి వున్న ఒకేవొక్క ఆధారం తండ్రి. ఆయన హఠాత్తుగా చనిపోవడంతో తల్లితో కలిసి ఆనంద్ ఇంటి బాధ్యత నెత్తికెత్తుకున్నాడు. తల్లి చేసిచ్చిన అప్పడాలను ఇంటింటికీ తిరిగి అమ్మేవాడు. తీరిక దొరికినప్పుడల్లా ఎవరికీ అర్ధం కాని గణిత శాస్త్ర సమస్యలతో కుస్తీ పట్టేవాడు. కూలీనాలీ చేసి పొట్టపోసుకునే ఇరుగుపొరుగువారు, ఆటో డ్రైవర్లు తమ పిల్లలకి లెక్కలు నేర్పడానికి ఆనంద్ దగ్గరకి పంపేవారు. వాళ్లు ఉడతాభక్తిగా ఇచ్చే డబ్బులే కుటుంబ పోషణకు అక్కరకువచ్చాయి. ఈ క్రమంలో నిరుపేద విద్యార్ధి ఒకడు అతడి వద్దకు వచ్చాడు. ఐ.ఐ.టీ.లో చేరడం అతడి కల. ఆ స్వప్నం సాకారం చేసే బాధ్యత ఆనంద్ తనపై వేసుకున్నాడు. డబ్బు తీసుకోకుండా రాత్రింబవళ్ళు కష్టపడి శిష్యుడికి పాఠాలు బోధించాడు. చిత్రంగా అతడు ఎంట్రెన్స్ పాసయి ఐ.ఐ.టీ.లో చేరగలిగాడు. అంతే! తన ప్రతిభ ఏమిటో ఆనంద్ కి తెలిసివచ్చింది. అంతే కాదు, తాను చేయాల్సింది ఏమిటో కూడా అర్ధం అయింది.



ఆనంద్ కుమార్

తనలాగా పెద్ద చదువులు చదవాలనే కోరికలు వుండి తీర్చుకోలేని బీదపిల్లలకు సాయపడాలని నిర్ణయించుకున్నాడు. అతడి కల నిజమైంది. అతడ్ని నమ్ముకున్నవాళ్ళ కలలు నిజమయ్యాయి. ఏటా ముప్పైమంది అతిపేద విద్యార్ధులను ఎంపిక చేసి, శిక్షణ ఇచ్చి ఐ.ఐ.టీ. ఎంట్రెన్స్ కి పంపేవాడు. ఆ ముప్పైమందీ సెలక్ట్ అయ్యేవాళ్ళు. ఇది తెలిసి విద్యావ్యాపారులు కొందరు తమతో చేయి కలిపి లాభాలు గడిద్దాం రమ్మన్నారు. కానీ అతడు సుతరామూ అంగీకరించలేదు. కేవలం పేదరికాన్నే కొలమానంగా తీసుకుని ప్రతియేటా పిల్లలకు శిక్షణ ఇస్తూ అఖండ విజయాలు సాధిస్తున్నాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వం సాయం చేయడానికి ముందుకు వచ్చింది. ఆ సాయం తీసుకుంటే ఏం జరుగుతుందో అతడికి తెలుసు. అందుకే దాన్ని మృదువుగా తిరస్కరించాడు. టైమ్ పత్రికలో అతడి గురించి చదివిన ఆనాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా ఏకంగా తన ప్రతినిధినే ఆనంద్ దగ్గరకు పంపి అవసరమైన సాయం చేస్తాననే సంసిద్ధత వ్యక్తం చేసాడు. కానీ ఆనంద్ ధ్యేయం వేరు. తనలాటి పేదవారిని మరో నలుగురిని జీవితంలో పైకి తీసుకురావడం తప్ప నలుగురూ తన గురించి గొప్పగా చెప్పుకోవాలని ఏనాడు తాపత్రయ పడలేదు. ఏటా ముప్పయిమంది అతిపేద పిల్లల్ని ఐ.ఐ.టీ.లో చేర్చడం ఒక్కటే ఈ ఏకలవ్యుడి లక్ష్యం. ఆ ధ్యేయం ముందు అతడికి మిగిలినవన్నీ అత్యల్ప స్వల్ప విషయాలే!

రామానుజం పేరుతో ఏర్పాటుచేసుకున్న సంస్థలో చదివే పిల్లలకు తల్లి అన్నం వొండి పెడుతుంది. సోదరుడు ఇతరత్రా అవసరమైన సాయం చేస్తాడు. ఆనంద్ పాఠాలు చెబుతాడు. అలా వారి జీవితం సాగిపోతోంది. అతడి నుంచి సభ్యసమాజం,, ప్రత్యేకించి చిన్నమెత్తు పనిచేసి పెద్దపెట్టున ప్రచారం పొందాలని తాపత్రయపడే వ్యక్తులు, సంస్థలు నేర్చుకోవాల్సిన పాఠాలు అనేకం వున్నాయి. కానీ నేర్చుకుంటారా! లక్ష డాలర్ల ప్రశ్న.

**- భండారు శ్రీనివాసరావు**

# విదేశాల్లో త్రివర్ణ పతాక రెపరెపలు

(మొదటిపేజీ తరువాయి)

ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్ మన్‌హట్టన్‌లో భారత స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ కూడా నిర్వహించారు. భారతీయ సంతతికి చెందిన వారు భారతీయ సంస్కృతి, చరిత్ర, వారసత్వసంపదను ప్రదర్శించారు. వాషింగ్టన్‌లోని భారతీయ రాయబార కార్యాలయంలో అమెరికాలోని భారతీయ రాయబారి నవతేజ్ సర్న జెండా ఎగురవేసి, జాతీయగీతాన్ని ఆలపించారు. భారత ప్రజలకు రాష్ట్రపతి ఇచ్చిన సందేశాన్ని ఆయన అక్కడ చదివి వినిపించారు. పాఠశాల పిల్లలు అక్కక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బాలివుడ్ నటుడు అనుపమ్ ఖేర్ ఆ ఉత్సవాలకు హాజరయ్యారు. భారత రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్ ఐక్యరాజ్యసమితిలో జెండా వందనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది హాజరయ్యారు. ఇండియన్ కల్చర్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ ఆధ్వర్యంలో కథక్ నృత్యప్రదర్శనలు జరిగాయి. చికాగో, హ్యూస్టన్ అట్లాంటాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం (19న)భారత-అమెరికా ఆర్గనైజింగ్ సంస్థల సంయుక్త సహకారంతో శకటాల ప్రదర్శన, మార్చింగ్, సాంస్కృతిక ప్రదర్శనలను ఇండియా-అమెరికా సంతతి బాలలు ప్రదర్శిస్తారు.ఈ కార్యక్రమానికి లక్షన్నర మంది భారతీయసంతతి ప్రజలు హాజరవుతారని భావిస్తున్నారు. కమల్‌హాసన్ అతనికుమార్తె శ్రుతి హసన్, అనుపమ్‌ఖేర్, ప్రసిద్ధ క్రికెటర్ వివియాన్ రిచర్డ్ ఈ కార్యక్రమానికి హాజరవుతారు. రోజంతా జరిగే ఈ కార్యక్రమానికి శ్రీలంక, నేపాల్ అంటిగ్వా మంత్రులు, దౌత్యవేత్తలు హాజరవుతారని, భారతీయ వంటకాలను ప్రదర్శిస్తారు.

## వాజ్‌పాయ్ అంత్య క్రియలు నిర్వహించిన దత్త పుత్రిక

(మొదటిపేజీ తరువాయి)

అంత్యక్రియలు స్పష్టం చేసాయి.

సనాతన హిందూ సాంప్రదాయాల ప్రకారం దివంగతుల కొడుకులు, కొడుకులు లేని పక్షంలో బంధువులలో పురుషులు అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఇంట్లో మహిళలు కూడా శ్మశానంలో అంత్యక్రియలకు హాజరు కారు. మహిళల సాధికారితా పురుషులతో సమాన అధికారాలకు ప్రాధాన్యం పెరగడంతో ఇటీవల కాలంలో పాత సాంప్రదాయాలలో మార్పులు వస్తున్నాయి. దివంగతులకు పురుష సంతానం లేకపోతే కూతురు చేత అంత్యక్రియలు చేయించడం అక్కడక్కడ జరుగుతున్నది. అవివాహితుడైన వాజ్‌పాయ్ దత్త కుమార్తె నమితా భట్టాచార్య అంత్యక్రియలు నిర్వహించి పాత సాంప్రదాయాలను పక్కన పెట్టారు. అలానే మాజీ ప్రధాని పార్థీవదేహంపై సైనిక లాంచనాలతో కప్పిన త్రివర్ణ పతాకాన్ని సైనిక అధికారులు ఆయన మనుమరాలు నీహారికకు అప్పగించారు. తాత అంత్యక్రియలకు హాజరైన నీహారిక తాత నుంచి తుది బహుమతిని అందుకొంది.

# రైతులకు ఊరట

(మొదటిపేజీ తరువాయి)

అత్యల్పంగా చిలకలూరి పేట, వెల్దుర్తి మండలంలో 1.0సెం.మీ వర్షపాతం నమోదైంది. వర్షాలు ఆలస్యం కావడంతో ఇప్పటి వరకు మెట్ట పంటలు విత్తుకోని రైతులు కూడా ప్రస్తుత వర్షాలతో పంటలు విత్తుకునేందుకు వీలు కలిగినట్లయింది. జిల్లాలో కనీసం రూ.200 కోట్ల విలువైన పంటలు ఎండిపోయే దశకు చేరుకున్న గడ్డు కాలంలో ఈ వర్షాలు పైర్లకు ప్రాణం పోసినట్లయింది. దాదాపు 75 శాతం విస్తీర్ణంలో రైతులు పంటలు విత్తుకున్నారు. అయితే సాగులో ఉన్న పైర్లలో కంది, పత్తితో పాటు పెసర, మొక్క జొన్న పంటలు 50శాతం ఎండు ముఖం పట్టిన తరుణంలో ఈ వర్షాలకు చిగురిస్తున్నాయి. తీరా పంటలు ఇక తమకు దక్కవనుకున్న తరుణంలో కురిసిన ఈ వర్షాఉ ఆపదలో ఆదుకున్నట్లయింది.

**దిగుబడులపై..ధీమా**

ఈ సారి వానకాలం పంటలకు అనువైన పరిస్థితులు నెలకొంటుండడంతో రైతులు సంతోషిస్తున్నారు. దిగుబడులపై వారిలో ధీమా పెరుగుతున్నది. ముఖ్యంగా కంది. పత్తి పంటలను సాగు చేయడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుండడంతో అధిక దిగుబడు వస్తాయని నమ్మకం రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే సాధారణ కన్నా కనీసం 10 శాతం రెట్టింపు పంట దిగుబడులు వచ్చేందుకు ఆస్కారముందని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. కంది హెక్టారుకు సగటున 15క్వింటాళ్ల వరకు వస్తుంది. మినుము, పెసర కూడా హెక్టారుకు 10క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తాయి. పత్తి హెక్టారుకు 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది.

మీరూ స్పందించండి
మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి
యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు రాజధాని వార్తలు వేదికగా నిలుస్తుంది.
మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా
వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా
ఈ దిగువ ఉన్న వాట్సాప్ నంబర్లకు పంపించండి.
94406 62699



## 'మానవ సహిత వ్యోమనౌక'

# ప్రాజెక్ట్ సారథి లలితాంబిక

ఆమె





డా.శివన్

**భా**రత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో)లో ఎన్నో కీలక లక్ష్యాలను ఛేదిస్తూ మహిళా శాస్త్రవేత్తలు దూసుకుపోతున్నారు. తాజాగా ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మానవ సహిత వ్యోమనౌక' ప్రాజెక్టుకు బాధ్యతలనువి.ఆర్.లలితాంబికకు అప్పగించారు. ప్రమాద సమయాల్లో వ్యోమనౌకలోని సిబ్బంది సురక్షితంగా బయటపడటం ఈ ప్రాజెక్టులో కీలక అంశం.

ఈ అంశానికి సంబంధించిన భారీ సాంకేతిక ప్రయోగం చేపట్టారు.మొదటి 'ప్యాడ్ అబార్ట్' పరీక్షను శ్రీహరికోటలో నిర్వహించారు. ఈ ప్రయోగంలో వ్యోమనౌక ప్రయోగాన్ని హఠాత్తుగా రద్దు చేయాల్సివచ్చినపుడు అందులోని సిబ్బంది క్యాబిన్‌ను సురక్షితంగా వ్యోమనౌక నుంచి బయటకు లాగే విధానాన్ని ప్రదర్శించారు. 300 సెన్సర్లు ప్రయోగ పనితీరును వివిధ కోణాల్లో రికార్డు చేశాయని ఇస్రో తెలిపింది.

ఇస్రో చైర్మన్ డా. శివన్ బీబీసీతో మాట్లాడుతూ, 'లలితాంబికకు సాంకేతికత పరిజ్ఞానంలోనే కాదు, కార్యనిర్వహణా రంగంలో కూడా అనుభవం ఉంది. పురుషులు, మహిళల మధ్య ఇస్రో ఎన్నడూ వివక్ష చూపదు. ఒక పని చేయడానికి ఎవరు సమర్థులన్నది మాత్రమే మేం పరిగణనలోకి తీసుకుంటాం. ఈ ప్రాజెక్టులో ఇద్దరు మహిళా ఉద్యోగులు పని చేస్తున్నారు' అన్నారు.డా.శివన్ చెప్పిన ఆ రెండో మహిళ పేరు టి.కె.అనురాధ. ఆమె ఉపగ్రహ సమాచార వ్యవస్థ కార్యక్రమానికి నేతృత్వం వహిస్తున్నారు.'మేం ఇద్దరికీ సమాన అవకాశాలు ఇవ్వాలనుకున్నాం. ఈ ఇద్దరు కూడా శక్తిమంతులే' అని శివన్ అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న 'ఒకేసారి 104 ఉపగ్రహాల ప్రయోగం'లో కీలకంగా వ్యవహరించిన శాస్త్రవేత్తల బృందానికి లలితాంబిక నాయకత్వం వహించారు. (అంతకు ముందు రష్యా 37 ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించింది)ఈమె తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రంలో డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఈ ప్రయోగంలో ఉపగ్రహాలు ఒకదానితో ఒకటి ఢీ కొట్టుకోకుండా ఉండటమే ప్రయోగం విజయవంతం కావడానికి ఓ కారణమయ్యుంటుందని అంచనా.'ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రకటించాక, ఈ ఆఫీసు నోడల్ సంస్థగా పని చేస్తోంది. ఎందుకంటే ఇతర ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ పని చేయాల్సి ఉంటుంది" అని శివన్ అన్నారు.మనుషులు ప్రయాణించగలిగే స్పేస్ ఫ్లైట్ కార్యక్రమంలో భాగంగా భారత ఎయిర్ ఫోర్స్, డీఆర్‌డీఓ, ఇతర ప్రభుత్వరంగ సంస్థల సహకారంతో ఇస్రో తన సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటోంది. పునర్వినియోగ ప్రయోగ శకటం(ఆర్‌వీఎల్) ప్రాజెక్టు పూర్తవ్వడానికి మరికొంత సమయం పడుతుంది. అందులోని సాంకేతికత ఇంకా పరీక్ష దశలోనే ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే, లాంచ్ వెహికల్(ప్రయోగ శకటం) ఖర్చు దాదాపు 50శాతం వరకూ తగ్గుతుందని తాము అంచనా వేస్తున్నట్లు డా.శివన్ తెలిపారు.

"సాధారణంగా ఒక ఉపగ్రహాన్ని ప్రయోగించినపుడు ప్రయోగ శకటంకు చెందిన విడిభాగాలు సముద్రంలో పడిపోవడమో, లేక కాలిపోవడమో జరుగుతుంది. కానీ ఆర్‌వీఎల్‌లో ఉపగ్రహ ప్రయోగం అనంతరం, ప్రయోగ శకటం మళ్ళీ వెనక్కి తిరిగి వస్తుంది. దీంతో ఆర్థికంగా చాలా లాభం" అని డా.శివన్ వివరించారు.

## కాలమ్

### క్యాన్సర్‌ను నివారించే వెల్లుల్లి !

ప్రపంచ దేశాల్లో గుండెకు సంబంధించిన వ్యాధితో చనిపోయేవారి సంఖ్య మొదటిస్థానంలో ఉంటె, రెండవ స్థానంలో క్యాన్సర్ వల్ల చనిపోయేవారు ఉన్నారు. క్యాన్సర్ తో మృతి చెందే వారి సంఖ్య రోజురోజుకి పెరుగుతూనే ఉంది. ఇలాంటి పరిస్థితులని ఎదుర్కోవాలంటే వైద్యులకి, వారిచ్చే మందులకి ఎంతో డబ్బు ఖర్చు అవుతుంది.

ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఎంతో మంది శాస్త్రవేత్తలు ఇప్పటికీ క్యాన్సర్ కు విరుగుడు కనుగొనే పనిలో నిమిగ్నమై ఉన్నారు. క్యాన్సర్ ఎలాగైనా, ఎప్పుడైనా మీ శరీరాన్ని ఎటాక్ చెయ్యొచ్చని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. కానీ అది మన దరికి చేరనివ్వకుండా ఉంచాలంటే కొన్ని చిన్న చిన్న పద్ధతులు పాటించక తప్పదు.

దాదాపు అందరి ఇళ్ళల్లో లభించే వెల్లుల్లి 14 రకాల క్యాన్సర్ మరియు మరెన్నో రకాల ఇతర జబ్బులు రాకుండా చేస్తుందని అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఫర్ క్యాన్సర్ రీసెర్చ్ వారు జరిపిన తాజా అధ్యయనంలో తేలింది. క్యాన్సర్ పేషెంట్స్ రోజుకి కనీసం 5 -6 దంచిన పచ్చి వెల్లుల్లి రెమ్మలను తినాలని వారు తెలిపారు. ఈ రేమ్మలని వెంటనే తినకుండా ఓ 15 నిమిషాలు ఆగాలి. ఈ 15 నిమిషాలలో వెల్లుల్లి రెమ్మల నుంచి allinase అనే ఎంజైమ్ విడుదలవుతుంది. ఇందులో యాంటి ఫంగల్ మరియు యాంటి క్యాన్సర్ తత్వాలు ఉంటాయి.

క్యాన్సర్ మాత్రమే కాదు... తరచుగా వెల్లుల్లి తింటే దాదాపు 166 రకాల జబ్బులు రాకుండా కాపాడుతుందని పరిశోధకులు అంటున్నారు. వెల్లుల్లి సహజసిద్ధంగా క్యాన్సర్ ని నివారిస్తుందని చెబుతున్నారు. కెమికల్స్ తో కూడిన మెడిసిన్స్ వాడడం కన్నా వెల్లుల్లి ద్వారా క్యాన్సర్ రాకుండా చూసుకోమని సలహా ఇస్తున్నారు.

## రాహుల్ గాంధీ తెలంగాణా పర్యటన
### కాంగ్రెస్సు శ్రేణులలో రెట్టింపైన ఉత్సాహం


(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్సు నాయకులలో ఉత్సాహాన్ని పెంచాయి. రాష్ట్రంలో యువత కాంగ్రెస్సులో చేరాలని రాహుల్ ఇచ్చిన పిలుపు ఈ ప్రాంతంలో యువతను ఆకర్శించిందని కాంగ్రెస్సు నాయకులు పేర్కొన్నారు. తెలంగాణా ప్రభుత్వంపై తె.రా.సా నాయకత్వంపై కాంగ్రెస్సు అధ్యక్షుడు చేసిన విమర్శల ప్రభావం ప్రజల పై ఉంటుందని వీరు పేర్కోన్నారు. రాహుల్ మీడియా సమావేశం కూడా బాగా జరిగిందని రాహుల్ సమాధానాలు మీడియాకు పూర్తిగా సంతృప్తి కలిగించాయని స్థానిక నాయకులు చెప్పారు. తెలంగాణాలో ఎన్నికలలో కాంగ్రెస్సు మెరుగైన ఫలితాలు సాధించాడానికి రాహుల్ పర్యటన ఉపయోగపడుతుందని నాయకులు అన్నారు. కాగా కాంగ్రెస్సు అధ్యక్షుని పర్యటన కు భయపడే తెలంగాణా ముఖ్యమంత్రి కె.సి.ఆర్. ముందస్తు ఎన్నికలపై సంకేతాలిచ్చారని వారు తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ పై తప్పుగా మాట్లాడలేదు.**

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్సు పరిస్థితిపై రాహుల్ గాంధీ చెప్పినట్లుగా వచ్చిన కథనాలు సరిగా లేవనీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్సు నాయకులు వివరించారు.

## కోఫీ అన్నన్ కన్నుమూత



**ఇంటర్నెట్‌డెస్క్ :** ఐక్యరాజ్య సమితి మాజీ సెక్రటరీ జనరల్, నోబెల్ శాంతి బహుమతి పురస్కార గ్రహీత కోఫీ అన్నన్ కన్నుమూశారు. ఆఫ్రికా ఖండం నుంచి ఐరాసకు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మొట్టమొదటి నల్లజాతీయుడు. జనవరి 1, 1997 నుంచి డిసెంబరు 31, 2006 వరకూ పదేళ్ళపాటు ఆయన ఆ పదవిలో కొనసాగారు. ఘనాలోని కుమాసిలో జన్మించిన అన్నన్ అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించారు. 1961లో డిగ్రీ, 1972లో మేనేజ్‌మెంట్ లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. 1962లో బడ్జెట్ అధికారిగా అన్నన్ ఐక్యరాజ్య సమితిలో ప్రవేశించారు. 1987-92 కాలంలో సహాయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1997లో తొలిసారి ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శిగా బౌత్రోస్ బౌత్రోస్ ఘలీ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈరోజు ఉదయం అస్వస్థతకు గురైన అన్నన్‌ను ఆయన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు.

## ఎస్ఆర్ఎంలో వాజ్‌పాయ్‌కు నివాళులు



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** దివంగత మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహారి వాజ్‌పాయ్‌కు ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయం, ఏపీ-అమరావతి ఘననివాళులర్పించింది. విశ్వవిద్యాలయం ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. నారాయణరావు అధ్యక్షతన సమావేశమైన అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు రెండు నిమషాలు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ప్రధాన మంత్రిగా దేశానికి వాజ్‌పాయ్ అందించిన సేవల గురించి, ప్రొఫెసర్ నారాయణరావు వివరిస్తూ, స్వర్ణ చతుర్భుజి జాతీయ రహదారుల నిర్మాణం, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కార్యక్రమం, సర్వశిక్ష అభియాన్ వంటివి ప్రముఖమైనవిగా పేర్కొన్నారు. వాజ్‌పాయ్ హయాంలో మనం సాధించిన అణుపరీక్షలు భారత్‌ను అగ్రదేశాల సరసన నిలిపాయని ప్రొఫెసర్ నారాయణరావు అన్నారు. అటువంటి మహనీయుడిని కోల్పోవడం బాధాకరమని ఆయన అన్నారు.


# రాజధాని క్లాసిఫైడ్స్

### నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

### ఇతరములు

ఓం్శ్రీ సాయిరాం రిజిస్ట్రేషన్ కన్సల్‌టెన్సీ & సర్వీసెస్ అన్ని రకముల దస్తావేజులు, అగ్రిమెంట్లు వ్రాయబడును. స్టాంపులు అమ్మ బడును. అన్ని రకముల మోటారు వాహనములకు ఇన్సూరెన్స్ కట్టించు కొనబడును.
**పాపన చక్రవర్తి డాక్యుమెంట్ రైటర్**
ఫోన్ 9502424704, 08645 244992
సబ్ - రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురు, తుళ్లూరు

**వెంకటపాలెం**
సాయిలాస్య రియల్‌ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సెల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 95151 53939

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

**రాయపూడి**
రియల్‌ఎస్టేట్ క్రయ, విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 98484 42436

**రాయపూడి**
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

### షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

### హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ.ఎన్.టి డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్ డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

### వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

### విద్యా సంస్థలు

**ఐనవోలు**
విఐటీ-ఏపీ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2370444

**నీరుకొండ**
ఎస్ఆర్ఎమ్ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2343000


గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనల కొరకు సంప్రదించండి ఫోన్ 7680994755 - మేనేజర్


## తుళ్ళూరులో జనసేన కార్యకర్తల సమావేశం



**రాజధాని వార్తలు తుళ్ళూరు :** తుళ్ళూరులో శనివారం సాయంత్రం జనసేన పార్టీ కార్యకర్తల అత్మీయ సమావేశం జరిగింది. స్థానిక శ్రీ కన్యకపరమేశ్వరి సత్రం లో నిర్వహించే ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా కోఆర్డీనెటర్‌లు మాదా రాధాకృష్ణ, సయ్యద్ బాబు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్త గాదె నాగేశ్వరావు మాట్లాడుతూ జనసేన పార్టీని ప్రజలలోకి తీసుకువెళ్లి బలోపేతం చేస్తామన్నారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## సోషల్ మీడియా దెబ్బకు
# అమ్మకానికి హార్లిక్స్,కాంప్లాన్ కంపెనీలు










హార్లిక్స్ కంపెనీ అమ్మకానికి జీఎస్ కే (గ్లాక్సో స్మిత్ క్లైన్) రెఢీ అయిన కొద్ది రోజులకే మరో ప్రముఖ పౌష్టికాహారం కాంప్లాన్ సైతం అమ్మకానికి కు రావటం ఆసక్తికరంగా మారింది.వీటితోపాటు హీన్జ్ కు చెందిన గ్లూకోన్ డి.. నైసిల్.. సంప్రితి నెయ్యి బ్రాండ్లను సైతం ఆ కంపెనీ అమ్మేయాలని భావిస్తోంది. దీంతో ఈ రెండు బ్రాండ్లను సొంతం చేసుకోవటానికి దేశీయ.. అంతర్జాతీయ కంపెనీలు పోటీ పడుతున్నాయి. ఇలా రెండు ప్రముఖ కంపెనీలు తమ బ్రాండ్ల బొకేను అమ్మకానికి పెట్టటం ఇప్పుడు మార్కెట్ వర్గాల్ని వేడెక్కించేలా చేస్తున్నాయి. కాంప్లాన్ కన్స్యూమర్ ఫుడ్ డివిజన్ ను వంద కోట్ల డాలర్లకు అమ్మకాలని హెన్జ్ భావిస్తోంది. ఇందులో భాగంగా అమ్మకానికి సంబంధించిన వ్యవహారాల్ని చూసేందుకు జేపీ మోర్గాన్.. లజార్డ్ సంస్థల్ని నియమించింది. కంప్లాన్ బాగా పాతుకుపోయిన బ్రాండ్ కావటంతో దాన్ని సొంతం చేసుకోవటానికి పలు ప్రముఖ కంపెనీలు సిద్ధమవుతున్నాయి. తమ బిడ్లను రెఢీ చేస్తున్నాయి. ప్రముఖ బ్రాండ్లను సదరు కంపెనీలు ఎందుకు వదిలించుకోవాలని చూస్తున్నాయంటే.. క్రాఫ్ట్ ఫుడ్స్.. హీన్జ్ రెండూ విలీనమై క్రాఫ్ట్ హెన్జ్ సంస్థగా ఏర్పడ్డాయి. ఈ కంపెనీ మొత్తం 13 భిన్నమైన రకాల బ్రాండ్ల అమ్మకాల్ని చేస్తోంది. ఈ కంపెనీ కన్స్యూమర్ బిజినెస్ 2016-17లో దాదాపు రూ.1800 కోట్ల వరకూ ఉంది. ఇందులో కాంప్లాన్ వాటానే 40 శాతంగా ఉందని చెబుతారు. మాల్టెడ్ ఫుడ్ డ్రింక్ విభాగంలో కాంప్లాన్ మార్కెట్ వాటా 8 శాతం వరకూ ఉంటుందని చెబుతారు. ఈ తరహా పానీయం మార్కెట్ సైజు మొత్తం రూ.8వేల కోట్ల వరకూ ఉంటుందని అంచనా. ఇందులో 44.3 శాతం మార్కెట్ వాటా ఉన్న గ్లాక్సో కంపెనీకి చెందిన హార్లిక్స్ దే అగ్ర తాంబూలం. ఇదే సంస్థకు చెందిన బూస్ట్ కూడా మార్కెట్ లీడరనే చెప్పాలి.

అయితే ఈ బ్రాండ్ల వ ృద్ధిరేటు అశించిన స్థాయిలో లేకపోవటం.. భవిష్యత్తు పెద్దగా కనిపించకపోవటంతో వీటిని వదిలించుకోవాలని భావిస్తున్నాయి సదరు కంపెనీలు. మాల్టెడ్ డ్రింక్ విభాగంలో ఆశించినంత పురోగతి లేకపోవటం.. వ ృద్ధి రేటు అంతకంతకూ తగ్గటం కూడా కంపెనీల ఆనాసక్తికి కారణంగా చెబుతున్నారు. 2014లో వ ృద్ధి రేటు 13 శాతంగా నమోదైతే.. 2017 నాటికి ఇది కాస్తా 9 శాతానికి పరిమితమైంది. ఎందుకిలా అంటే.. మాల్టెడ్ డ్రింక్స్ కారణంగా కలిగే ప్రయోజనం పెద్దగా ఉండదన్న ప్రచారం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున సాగటం.. వాటిల్లోని పోషకాలపై నెగెటివ్ కాంపైన్ జరగటం.. వేరుశెనగ తొక్కును ప్రాసెస్ చేసి.. ఆకర్షణీయమైన ప్యాకింగ్ తో చూడగానే కొనాలనిపించేలా తయారు చేసి..భారీ ధర పెట్టి అమ్ముతున్నారంటూ కొన్నేళ్లుగా దుష్ప్రచారం సాగుతోంది. ఇవన్నీ కూడా వీటిపై అనాసక్తి పెంచేలా చేస్తున్నాయని చెప్పాలి. దీనికి తోడు.. వీటి ధరలు అంతకంతకూ పెరుగుతూ.. మధ్యతరగతి ప్రజలు కొనాలా? వద్దా? అన్న సందేహానికి గురి చేసేలా ఉండటం కూడా ఒక కారణంగా చెబుతున్నారు. మరి.. అమ్మకానికి వచ్చిన హార్లిక్స్.. కాంప్లాన్ లాంటి బ్రాండ్లు ఎంతకు అమ్ముడుపోతాయో చూడాలి.

# 'జలసిరి'కి రూ.4.01 కోట్ల హారతి

**రాజధాని వార్తలు ప్రతినిధి, అమరావతి :** రాష్ట్ర ప్రభుత్వ నిధుల దుబారాకు ఇదో మచ్చుతునక. గతేడాది సెప్టెంబర్ 8న అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం ఇంద్రావతి గ్రామం వద్ద.. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ అక్విడెక్టు వద్ద సీఎం చంద్రబాబు జలసిరికి హారతి కార్యక్రమం నిర్వహించారు. దానికి రూ.4.01 కోట్ల విడుదలకు ఆమోదం తెలుపుతూ జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఒక సభకు ఏర్పాట్లు, జన సమీకరణ కోసం రూ.4,01,08,000 ఖర్చు చేయడంపై ఇటు అధికార వర్గాల నుంచి.. అటు ప్రజా సంఘాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంద్రావతి వద్ద బహిరంగ సభ ఏర్పాట్లు, జన సమీకరణకు భారీ ఎత్తున ఖర్చు చేయడానికి అనంతపురం జిల్లా కలెక్టర్‌కు సర్కార్ అనుమతివ్వడంతో ఆ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఆ ఖర్చుకు సంబంధించి అక్టోబర్ 10, 2017న అనంతపురం జిల్లా కలెక్టర్.. ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై జలవనరుల శాఖ ఆమోదముద్ర వేసింది. సాగునీటి ప్రాజెక్టుల పనుల కోసం ఏపీడబ్ల్యూఆర్‌డీసీ (ఆంధ్రప్రదేశ్ జలవనరుల అభివృద్ధి సంస్థ) ద్వారా జాతీయ, ప్రైవేటు బ్యాంకుల వద్ద అధిక వడ్డీకి తెచ్చిన రుణాలను రాష్ట్ర ప్రభుత్వం ఇలా దుబారా చేస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



జలసిరి కార్యక్రమంలో భాగంగా హారతి ఇస్తున్న సీఎం చంద్రబాబు (ఫైల్)

## ఏపీ సెట్ ఫలితాలు విడుదల : మంత్రి గంటా



**రాజధాని వార్తలు, విశాఖపట్నం :** ఏపీ సెట్ ఫలితాలను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు శుక్రవారం విశాఖలో విడుదల చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఈ ఫలితాలకు సంబంధించిన సీడీని ఆయన విడుదల చేశారు. డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విశ్వ విద్యాలయాల్లో సహాయ ఆచార్యుల ఉద్యోగాలకు ఏపీ సెట్ అర్హత కల్పిస్తుంది. 31 సబ్జెక్టుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 33,320 మంది విద్యార్థులు ఏపీ సెట్ రాయగా.. 2,481 మంది అర్హత సాధించారని ఆయన తెలిపారు. ఈ ఏడాది 7.4 శాతం ఉత్తీర్ణత నమోదయ్యిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావు, ఏపీ సెట్ కార్యదర్శి ఆచార్య కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కార్మికుల ద్రోహి : భూమన



**రాజధాని వార్తలు, తిరుపతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్మికుల ద్రోహి అని వైఎస్సార్‌సీపీ భూమన కరుణాకర్‌రెడ్డి విమర్శించారు. ఆయన గతంలో ఆర్టీసీని ప్రైవేటీకరం చేయడానికి ప్రయత్నించాడని, ఇప్పుడు తిరుపతి ఆర్టీసీ గ్యారేజిని ఇతర ప్రాంతాలకు తరలించే యత్నం చేస్తున్నారని ఆరోపించారు. గ్యారేజీని తరలించడాన్ని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. కార్మికులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## కేరళ విపత్తు హృదయాన్ని కలిచివేస్తోంది : జగన్



**రాజధాని వార్తలు, విశాఖపట్నం :** భారీ వరదలు, ఎడతెగని వర్షాలతో ఛిన్నాభిన్నమైన కేరళ పరిస్థితిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ వరద విపత్తు హృదయాన్ని కలిచివేస్తోందని ఆయన ట్వీట్ చేశారు. ఈ కష్టకాలంలో తన ప్రార్థనలు, ఆలోచనలు కేరళ ప్రజల వెన్నంటే ఉంటాయని అన్నారు. విపత్తుతో తల్లిడిల్లుతున్న కేరళ ప్రజలకు సహాయ, పునరావాస చర్యల్లో కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

# పుత్రప్రేమకు పరీక్ష బక్రీద్





బక్రీద్ పండుగ అనగానే ప్రవక్త హజరత్ ఇబ్రహీం (అలైహి) తన ఏకైక కుమారుడు హజ్రత్ ఇస్మాయిల్‌ను దైవమార్గంలో జిబాహ్ చేయడానికి ప్రయత్నినించిన సంఘటన మనకు గుర్తుకు వస్తుంది. హజరత్ ఇబ్రహీం (అలైహి) తన 86వ సంవత్సరపు వృద్ధాప్యంలో తనకు లేకలేక కలిగిన ఏకైక సంతానం హజ్రత్ ఇస్మాయిల్‌ను జిబాహ్ చేస్తున్నట్లు కలగంటాడు. కలలో చూసిన దృశ్యాన్ని దేవుని ఆజ్ఞగా భావించి, నిజంగానే తన ముద్దుల తనయుడిని దేవుని ప్రసన్నత కోసం జిబాహ్ చేయడానికి ఉద్యుక్తులవుతారు. ఆ మహనీయుని త్యాగ నిరతిని మెచ్చిన దైవం ఇస్మాయిల్ మెడపై కత్తిని తెగకుండా చేసి అందుకు బదులుగా పొట్టేలు బలిఇవ్వమని ఆదేశిస్తారు. ప్రవక్త ఇబ్రహీం అ ప్రకారంగానే పొట్టేలను బలి ఇస్తారు. తండ్రీ తనయుల అపూర్వ త్యాగానికి గుర్తుగా ఈదుల్‌జుహా పేరుతో ఈ పర్వదినాన్ని నిర్వహించడం ప్రపంచ వ్యాప్తగా ఆనవాయితీగా వస్తోంది.

**లబ్బైకా అల్లాహుమ్మ లబ్బైక్,**
**లబ్బైకా లా షరీకా లక లబ్బైక్,**
**ఇన్న అల్‌హమ్ద వల్-ని-మత లక**
**వల్-ముల్క్, లాషరికాలక్**

ప్రపంచ ముస్లింల ఆధ్యాత్మిక క్షేత్రం, దైవ గృహం అయిన కాబాకు హజ్ విధులు నిర్వహిచేందుకు వచ్చిన హాజీల నోట అనునిత్యం వెలువడే స్తోత్ర వచనాలు ఇవి.. జిల్‌హజ్జా నెలలో హజ్ పండుగను ఖుర్బానీల పండగని, ఈదుల్ అజ్హ అనికూడా పేర్కొంటారు.

"లబ్బైక్ అల్లాహుమ్మలబ్బైక్" అనే శబ్దం ఒక అపూర్వమైన, అనిర్వచనీయమైన మధురానుభూతి. ఆధ్యాత్మికతతో పాటు భాషా పరంగా చూస్తే, అరబ్బీ భాషలోని శబ్ద ప్రక్రియ ఒక ప్రత్యేకత ఉంది. అరబ్బీ భాషలో అవతరించిన పవిత్రఖురాను గ్రంథాన్ని నియమబద్ధంగా, లయబద్ధంగా, పారాయణం చేయడాన్ని ధార్మిక భాషలో "తజ్‌వీద్" అంటారు. పారాయణాన్ని 'ఖిరాత్' అని, పారాయణం చేసే వారిని 'ఖారీ" అని అంటారు. అరబ్బీ భాషలోని "అల్లాహ్" అనే పదం దీనికి మరో నిర్వచనంగానీ, సరిపోలిన మరోపదంగానీ లేదు. విశ్వవ్యాప్తంగా ఎక్కడైనా ఇదే పదం ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. " అల్లాహ్ అన్న పదాన్ని సాధారణంగా దేవుడు, దైవం అంటాం. ఆంగ్లంలో గాడ్ అంటాం. ఇస్తామీయుల ప్రకారం సర్వసృష్టికర్తను ఒక్కో భాషలో ఒక్కో పేరుతో పిలుస్తూ ఉండవచ్చు. కానీ అన్ని భాషా పదాల్లో "అల్లాహ్" అన్నది అత్యంత విలక్షణమైన పదం. ప్రపంచవ్యాప్తంగా మహమ్మదీయులు సృష్టికర్తను సూచించే, పలికే ఏకైక పదం "అల్లాహ్", ఇస్లాం మతాన్ని అనుసరించే విశ్వవ్యాస్తంగా ఎక్కడ ఏ భాష మాట్లాడే వారైనా సరే తమ ప్రభువును "అల్లాహ్" అని మాత్రమే పిలుస్తారు. హజ్ యాత్రకై వెళ్ళే వారందరూ కొన్ని పద్ధతులు పాటించాల్సి ఉంటుంది. వాటిల్లో కొన్ని 1) డ్రెస్ కోడ్ :హజ్, ఉమ్రా యాత్రికుల డ్రెస్ కోడ్‌ను "ఎహరామ్" అంటారు. ఇందులో పురుషులు కేవలం శరీరంపై ఓ శాలువాలాంటి తెల్లటి దుప్పటి కప్పుకోవాలి మహిళలైతే శరీరాన్ని దుస్తులతో నిండుగా కప్పుకోవాలి. ముఖంపై "పరదా దరించరాదు. ఎహరామ్ ధరించిన ప్రతి ఒక్కరు కఠిన నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. సువాసలు పెట్టుకోవడం, తలలో పేలు చంపడం నిషేదం.

**ఉమ్రా :** హజ్‌కు ముందు ఉమ్రా చెయ్యాలి. "అల్లాహుమ్మా ఇన్ని ఉరీదు హజ్జ తమతోయి" అని నియత్ చేసుకోవాలి. కాబతుల్లా (మక్కా) చుట్టూ ప్రదక్షిణ చేయాలి. సఫా, మర్వా రెండు పర్వతాల మధ్య నడవడం), శిరోమండనం చేయించుకోవాలి పురుషులు.

స్త్రీలు మాత్రం కేవలం నాల్గు అంగుళాలు కత్తిరించుకోవాలి. దీన్ని ఉమ్రా అంటారు

**జిల్‌హజ్జ :** ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన ప్రతి ముస్లిం ఫరజ్ సమాజ్ చదివి మాక్కానుంచి మీనా అనే ప్రాంతానికి వెళ్ళాలి. అక్కడే రాత్రి బస చేయాలి. మరునాడు ఫజర్ నమాజ్‌ను జొహర్‌లోనే (ఏకకాలంలో) పాటించాలి. అక్కడి నుండి బయలుదేరి "ముజ్దలిఫా" ప్రాంతానికి చేరుకోవాలి. అక్కడ మగ్‌రిబ్, ఇషా నమాజులు రెండు ఏకకాలంలో జరుపుకొని రాత్రి అక్కడే బస చేయాలి. మరుసటి రోజు ఉదయం ఫజర్ తర్వాత మీనాకు వెళ్ళాలి. ఇది ఫర్జ్.

**మీనాలోనే ఖుర్బానీ విధిని పూర్తి చేయాలి**

మీనా చేరుకున్న తరువాత జొహర్ లోపు ఆ ప్రాంతంలో ఉన్న మూడు పిల్లర్లకు ఏడు కంకరరాళ్ళ కొట్టాలి. ఈ కార్యాన్ని 'జమ్రాత్' అంటారు. మొదటిసారి రాయి కొట్టినప్పుడు "బిస్మిల్లాహి అల్లాహు అక్బర్" అనాలి. మిగిలిన ఆరు రాళ్ళు కొట్టేటప్పుడు "అల్లాహు అక్బర్" అనాలి. ఆ తర్వాత ఖుర్బానీ ఇవ్వాలి. ఈ రెండు రోజులు హాజీలు మీనాలోనే ఉండి జొహర్ తర్వాత మగ్రిబ్ లోపు కాబతుల్లా చుట్టూ ప్రదక్షిణ చేయాలి. దీన్ని "తలపై జియారా" అంటారు. ఇది ఫర్జ్. తవాఫ్ చేయకపోతే హజ్ అసంపూర్తి అవుతుంది. 4) ఆబెజమ్‌జమ్ : హజ్ యాత్రకు వెళ్ళినవారు రోజూ కడుపారా అబెజమ్‌జమ్ స్వీకరిస్తారు. తిరిగి తమతమ ప్రదేశాలకు వచ్చేప్పుడు సుభప్రదమైన జమ్‌జమ్ నీళ్ళు తెచ్చుకుంటారు. ఆ నీరు తాగితే ఆకలి కాదు. సర్వరోగాలు నయమవుతాయని నమ్మకం. ఇది అత్యంత పరిశుద్ధ జలం, దీని సుగుణాలు శాస్త్రీయ పరిశోధనల్లో రుజువులుగా తేలాయి.

**- ఖాన్**

# శివాత్మిక కూడా రెడీ?





రాజశేఖర్ రెండో కూతురు శివాత్మిక కూడా సినిమాల్లో నటించడానికి ఆసక్తి చూపిస్తోంది. ఆమె తల్లి జీవిత రాజశేఖర్ లేటెస్ట్ స్టేట్ మెంట్ ఇది. అక్క బాటలోనే శివాత్మిక కూడా సినిమాల్లోకి వచ్చేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తోందని, కానీ దీనిపై ఇంకా ఓ కంక్లూజన్ కు రాలేదని ఆమె ప్రకటించారు. రాజశేఖర్ పెద్ద కూతురు శివానీ ఇప్పటికే హీరోయిన్ గా మారింది. అడవి శేష్ సరసన ఓ సినిమాలో నటిస్తోంది. ఆ సినిమా ఇంకా షూటింగ్ స్టేజ్ లోనే ఉంది. విడుదలకు ఇంకా టైమ్ ఉంది. అది థియేటర్లలోకి రాకముందే శివానీ చెల్లెలు, రాజశేఖర్ రెండో కూతురు శివాత్మిక కూడా హీరోయిన్ గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నిజానికి శివాత్మికను విద్యారంగంలో కొనసాగించాలని రాజశేఖర్ భావించారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో ఓ స్కూల్ ఏర్పాటుచేసి, ఆ బాధ్యతల్ని శివాత్మికకు అప్పగించాలని అనుకున్నారు. మొదట శివాత్మిక కూడా కూడా ఆ దిశగా ఆసక్తి కనబరిచినప్పటికీ.. అక్కను చూసి తను కూడా హీరోయిన్ అవ్వాలని ఫిక్స్ అయినట్టుంది. శివాత్మిక ఎంట్రీపై ఇప్పటికిప్పుడు అధికారిక ప్రకటన ఆశించలేం. ఎందుకంటే దీనికి చాలా తతంగం ఉంది.

# 1 నుంచి ఓటర్ల నమోదు

**రాజధాని వార్తలు ప్రతినిధి, అమరావతి :** యువతీ, యువకులందరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటర్ జాబితాల్లో మార్పులు, చేర్పుల కోసం సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. 2019 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారికి ఓటర్లు నమోదు, ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. జనవరి 4వ తేదీన తుది జాబితాలను ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో... ఓటర్ జాబితాల సవరణ ప్రక్రియకు సంబంధించిన అధికారులు, ఉద్యోగుల ఖాళీలన్నింటినీ ఈ నెల 24వ తేదీలో గా భర్తీ చేయాల్సిందిగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. అలాగే ఈ ప్రక్రియతో సంబంధం ఉన్న అధికారులు, ఉద్యోగులను వచ్చే నెల 1 నుంచి బదిలీలు చేయరాదని వచ్చే ఏడాది జనవరి 25వ తేదీ వరకు బదిలీలపై నిషేధం విధించాలని కమిషన్ స్పష్టం చేపింది. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈ ప్రక్రియలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్లు, సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజన్ ఆఫీసర్లు, డిప్యూటీ కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు (రెండో), మున్సిపల్ కమిషన్‌ర్లు, అదనపు మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, సూపర్‌వైజర్లు, వీఆర్వోలు, వీఆర్‌ఏలు, పంచాయతీ కార్యదర్శులు, బూత్ స్థాయి ఆఫీసర్లను బదిలీ చేయరాదని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏవైనా ఇతర కారణాల వల్ల బదిలీ చేయాల్సి వస్తే ఎన్నికల కమిషన్ ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

# రైల్వే ప్రయాణీకులపై పిడుగు

**ఉచిత బీమాకు ఎసరు**



**న్యూఢిల్లీ :** రైలు ప్రయాణికులకు సెప్టెంబరు 1 నుంచి ఉచిత బీమా పథకాన్ని నిలిపి వేస్తున్నట్లు రైల్వే శాఖ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. అయితే ఆ తర్వాత కూడా బీమా సదుపాయం అందుబాటులో ఉంటుందని, అందుకు కొంత మొత్తం చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు 2017 డిసెంబరు నుంచి ప్రయాణికులకు ఉచిత ప్రయాణ బీమా అందిస్తోంది రైల్వే శాఖ. రైలు ప్రయాణం చేసేటప్పుడు జరిగే ప్రమాదాలలో (ఉదాహరణకు ఉగ్ర దాడి, అల్లర్లు, దోపీడీలు) వ్యక్తి చనిపోవడం లేదా శాశ్వత అంగవైకల్యానికి గురైతే రూ. 10 లక్షల వరకు, పాక్షిక అంగవైకల్యానికి గురైతే రూ 7.5 లక్షల వరకు, గాయపడితే రూ. 2 లక్షల వరకు బీమా కింద ఇస్తోంది. సెప్టెంబరు 1 నుంచి బీమా సదుపాయాన్ని నిలిపి వేస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. అయితే ఆ తర్వాత కూడా బీమా సౌకర్యం ఉంటుందని, కొంత ప్రీమియం చెల్లించాల్సి వస్తుందని చెప్పారు. టికెట్లు బుక్ చేసుకునే సమయంలోనే బీమా 'కావాలా.. వద్దా' అని ఆప్షన్లు ఉంటాయని అందులో ఏదో ఒకటి ప్రయాణికుడు ఎంచుకోవచ్చని వివరించారు. త్వరలోనే ప్రయాణ బీమాలో మార్పులకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నట్లు తెలిపారు. అయితే మార్పుల తర్వాత బీమా కోసం ఎంత చెల్లించాలన్నది మాత్రం ఆ అధికారి వెల్లడించలేదు.

# ఔట్ సోర్సింగ్‌కి వక్ఫ్ ఆస్తుల సర్వే

**ఆక్రమణ చెరలో భూములు**



**రాజధాని వార్తలు ప్రతినిధి, అమరావతి :** రాష్ట్ర విభజన జరిగి కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా వక్ఫ్ ఆస్తులపై నేటికీ స్పష్టత లేని పరిస్థితి. రేపు, మాపు అంటూ కాలం వెళ్లదీస్తూ వస్తున్నారే తప్ప ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న దాఖలాలు లేవు. ఉమ్మడి రాష్ట్రంలో కొన్ని దశాబ్దాల క్రితం సర్వే చేసిన ప్రభుత్వాలు తదనంతర కాలంలో గాలికి వదిలేశారు. అయితే ప్రస్తుతం సమగ్ర సర్వే కోసం ఏజెన్సీలను నియమించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. 1960వ సంవత్సరంలో ఒకసారి, 2000లో మరొకరి మాత్రమే సర్వేలు చేసినట్లు అధికారిక గణాంకాలు తెలియ జేస్తున్నాయి. అయితే ఆనాటి సర్వే సైతం సమగ్రంగా జరగలేదని విమర్శలున్నాయి. ప్రతి ఏడాది వక్ఫ్ భూముల సర్వే నిర్వహించి ఎన్ని ఎకరాలు ఉన్నాయి. ఎన్ని సంస్థలున్నాయి. అనే విషయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వం నేటికీ ఆ దిశగా చర్యలు చేపట్టిన దాఖలాలు కనిపించటం లేదు.

**రాష్ట్ర వ్యాప్తంగా ఇలా..**

రాష్ట్రంలోని 13 జిల్లాల్లో మొత్తం 66,78,383 ఎకరాల వక్ఫ్ భూములు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీటిల్లో 4,40,822 ఎకరాల వివిధ ప్రజా సంస్థలకు విక్రయించారు. కోర్టు కేసులలో 969 ఎకరాల భూమిని కోల్పోవటం జరిగింది. ఇక 13,874 ఎకరాలు అన్యాక్రాంతమయ్యింది. పరి రక్షణ చర్యలు చేపట్టి 29,56,496 ఎకరాలను కాపాడుకోగలిగామని అధికారులు చెబుతున్నారు. అయితే వక్ఫ్ భూములు విశాఖపట్నం, కర్నూలు, తూర్పుగోదావరి, ప్రకాశం, నెల్లూరు, కృష్ణా జిల్లాలలో అత్యధికంగా అన్యాక్రాంతం అయినట్లు తెలుస్తోంది. ప్రకాశం జిల్లాలో 3,299 ఎకరాలు అధికంగా అన్యాక్రాంతంలో ఉండగా, కర్నూలులో 2,45,951 ఎకరాలు, నెల్లూరులో 1,040 ఎకరాలు, తూర్పుగోదావరిలో 1,659 ఎకరాలు, కృష్ణా జిల్లాలో 994 ఎకరాలు, విశాఖపట్నంలో 2,22,642 ఎకరాలు ఈనాటికీ అన్యాక్రాంతంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇవి కాకుండా సుమారు 1,26,132 ఎకరాలు కోర్టు కేసుల్లో ఉన్నట్లు అధికారిక లెక్కలు పేర్కొంటున్నాయి. 2000 సంవత్సరంలో సర్వే నిర్వహించిన సమయంలో 13 జిల్లాల్లో వక్ఫ్ బోర్డు కింద 3 వేల సంస్థలున్నాయని గుర్తించారు. అయితే దాదాపు 20 వేల వరకు ఈ సంస్థలున్నాయని వక్ఫ్ బోర్డు అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు.

**ఔట్ సోర్సింగ్ ద్వారా సర్వే..?**

గతేడాది వక్ఫ్ సర్వే కమిషనర్‌గా పదవీ విరమణ పొందిన ఒక సీనియర్ అధికారిని ప్రభుత్వం నియమించినట్లు సమాచారం. ఆయన నేతృత్వంలో వక్ఫ్ భూములు, ఆ భూముల కింద ఉన్న సంస్థలపై తొలి దశలో సర్వే చేయాలని నిర్ణయించారు. వక్ఫ్ భూములు, వాటిలో ఉన్న సంస్థలు, వాటి పరిధిలో ఎంత భూమి ఉందనేది ఈ సమగ్ర సర్వే ద్వారా తెలుస్తుందని అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఈ ప్రక్రియ పూర్తయ్యాక రెండో దశలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సర్వే నిర్వహించాలని, టెండర్లు ఆహ్వానించి తద్వారా ఏజెన్సీని ఎంపిక చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వక్ఫ్ సర్వే కమిషనరేట్‌లో తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్లు సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. పూర్తి స్థాయి గణాంకాలు రాగానే నివేదిక రూపంలో ఇచ్చిన వివరాలను గెజిట్‌లో ప్రకటించే అవకాశం ఉంటుందని అధికారులు వెల్లడిస్తున్నారు.

**ఎన్నికల కాలం కావటంతో..**

ఎన్నికల కాలం కావటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు వక్ఫ్ భూములు అంశాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఔట్ సోర్సింగ్ ద్వారా తక్కువ వ్యవధిలో సర్వే పూర్తి చేసి ముస్లిం మైనారిటీ వర్గాలకు చెరువకావాలని ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ భూములలో ఉన్న ఈద్గాలు, మసీదులు లెక్క సైతం ఓ కొలిక్కి రానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన తొలి నాళ్లలోనే వక్ఫ్ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. 13 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే వక్ఫ్ భూములు సమగ్ర సర్వే పూర్తి చేస్తారనే ముస్లిం మైనార్టీ వర్గాల ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ప్రకృతి విలయం


(మొదటిపేజీ తరువాయి)



ఇతరత్రా సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నమని కేరళలో వరదలు సృష్టించిన విధ్వంసానికి 324 మంది ప్రాణాలు కోల్పోయారని రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. కొండచరియలు విరిగిపడటంతో ఆ మట్టిలో కూరుకుపోవడం వల్ల ఎక్కువ మంది చనిపోయారని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

కొల్లం నుంచి పథనం థిట్ట ప్రాంతానికి వెళ్లే దారి మొత్తం వర్షాల కారణంగా కొట్టుకుపోయింది. రోడ్డు ఆనవాళ్లు కూడా లేకుండా పోయింది. దీంతో.. ఈ ప్రాంతంలో చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు ఎనిమిది మంది మత్స్యకారులు తమ ప్రాణాలకు తెగించి.. వర్షాల్లో చిక్కుకుపోయిన వారిని కాపాడుతున్నారు. రోడ్ల మీద వెళ్లలేని పరిస్థితి ఎదురైతే.. పడవలను నీట్లోకి వేసి.. ఈదుకుంటూ బాధితుల్ని కాపాడేందుకు వెళుతున్నారు. ఇప్పటివరకూ వారు 41 మందిని కాపాడారు. కష్టంలో ఉన్న వారిని కాపాడటం మా బాధ్యత.. ఒక మనిషి ప్రాణాన్ని కాపాడితే వచ్చే సంతృప్తికి ఎంత డబ్బు ఇచ్చినా రాదంటున్న వారు.. అందుకే.. తమకు డబ్బులు అక్కర్లేదని..కష్టంలో ఉన్న వారికి సాయం చేయటమే తమ లక్ష్యమని చెబుతున్నారు. వీరి మాటలు మీడియా ద్వారా బయటకు రావటంతో ఇప్పుడీ ఎనిమిది మంది మత్స్యకారులు రియల్ హీరోలుగా మారారు.

# ఈ గ్రామం సింగపూర్‌తో సమానం



షెంజెన్ నగరాన్ని చైనా 'సిలికాన్ వ్యాలీ' లేదా 'ప్రపంచ హార్డ్ వేర్ కేంద్రం' అని చెబుతారు. ప్రపంచంలో యువత అత్యధికంగా ఉన్న నగరాల్లో ఒకటైన షెంజెన్ ప్రస్తుతం ఇన్వెన్షన్, టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, స్టార్టప్స్, బయోటెక్ రంగాలకు కేంద్రంగా మారింది.గణాంకాల ప్రకారం షెంజెన్ ఆర్థిక వ్యవస్థ హాంకాంగ్, సింగపూర్‌తో సమానంగా ఉంది. ఇక్కడ ఉన్న ఓడరేవు ప్రపంచంలో అత్యంత బిజీగా ఉండే పోర్టుల్లో ఒకటిగా నిలిచింది.స్కై స్క్రేపర్ సెంటర్ జాబితా ప్రకారం ప్రపంచంలో అత్యంత ఎత్తైన 100 భవనాల్లో ఆరు షెంజెన్ నగరంలోనే ఉన్నాయి.షెంజెన్ స్కైలైన్, నాణ్యమైన గాలి, విశాలంగా ఉన్న రహదారులపై పరుగులు తీసే ఎలక్ట్రిక్ బస్సులు, కార్లు అన్నీ ఆ నగరాన్ని చైనాలోనే కాదు మొత్తం ఆసియాలోనే ప్రత్యేక నగరంగా మార్చాయి.ఫైనాన్షియల్ టైమ్స్ ప్రకారం వేవ్ గత ఏడాది కేవలం పరిశోధనల కోసమే 14 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది.

80, 90 దశకాల్లో చైనాలో సుదూర గ్రామాలకు చెందిన పేద ప్రాంతాల ప్రజలు షెంజెన్ ఫ్యాక్టరీల్లో తక్కువ వేతనాలకు పనిచేసేవారు. పన్నులు, కార్మిక చట్టాల నుంచి మినహాయింపు పొందడానికి ఇక్కడ ఉత్పత్తి చేయడం కంపెనీలకు చౌకగా ఉండేది. దీంతో ఇది త్వరలోనే ప్రపంచానికే ఫ్యాక్టరీ అనిపించుకుంది.దక్షిణ చైనాలోని షెంజెన్ 40 ఏళ్ల కిందట మత్స్యకారుల గ్రామంలా ఉండేది. అక్కడ ఉన్న వాళ్లు పనుల కోసం నీళ్లలో ఈదుతూ, ప్రాణాలకు తెగించి పక్కనే ఉన్న హాంగ్‌కాంగ్ చేరుకునేవారు.1980లో చైనా నేత డెంగ్ శ్యావోపింగ్, షెంజెన్‌లో చైనా మొట్టమొదటి స్పెషల్ ఎకనామిక్ జోన్( ఎస్‌ఈజెడ్) స్థాపించారు. దాంతో షెంజెన్ స్వరూపం మారిపోవడం మొదలైంది. వాటిలో షెంజెన్ నలువైపులా ఖాళీ భూములు, ఫ్యాక్టరీల్లో జనం పనిచేస్తూ ఉండడం కనిపిస్తోంది.

**నైపుణ్యాలకు పదును పెడతారు**

షెంజెన్‌లో పరికరాలను కొని వాటి నమూనాలను తయారు చేసి, వాటిని టెస్ట్ చేయవచ్చు, తర్వాత మార్కెట్లో వాటిని లాంచ్ కూడా చేయవచ్చని, ఆ నగరంలో టెక్నాలజీ స్టార్టప్స్ ప్రారంభించే వారు చెబుతారు. ఇలా ప్రపంచంలో ఎక్కడా సాధ్యం కాదని వారు అంటున్నారు. ఇక్కడ అన్నిరకాల నైపుణ్యాలు, మెషిన్లు, చిప్స్, కంపొనెంట్ లాంటివి అతి తక్కువ ధరలో సులభంగా దొరకడం దీనికి కారణమని వారు వివరిస్తున్నారు. యూరప్ నుంచి వచ్చిన మిలాన్ గ్లామోచిక్ నాలుగేళ్ల కిందట పిల్లలకు రోబోటిక్స్ నేర్పించడానికి ఇక్కడ ఒక స్కూల్ తెరిచారు.ఈ స్కూల్లో ఐదు నుంచి 12 ఏళ్ల పిల్లలకు ఆయన సైన్స్, ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, రోబోటిక్స్ నేర్పిస్తున్నారు. ఇందుకోసం ఇక్కడ ప్రతి గంటకు కొన్ని వేల రూపాయల ఫీజు వసూలు చేస్తారు. అందుకే ఇక్కడ కేవలం సంపన్నుల పిల్లలు మాత్రమే చేరుతుంటారు.ఇక్కడ పిల్లలకు తమ డిజైన్ సొంతంగా తయారుచేసే అవకాశం ఉంటుంది. అందులో వాళ్లు ఫెయిలైతే మళ్లీ ప్రయత్నిస్తారు. సమస్యకు పరిష్కారం ఏంటో వాళ్లే వెతుక్కుంటారు" అని మిలాన్ చెప్పారు.మిలాన్ అమెరికాలోని సిలికాన్ వ్యాలీతోపాటు ప్రపంచంలోని ఎన్నో దేశాల్లో పనిచేశారు. షెంజెన్‌లో ఉన్నంత టెక్నాలజీ వేగాన్ని అందుకోవడం అంత సులభం కాదని ఆయన చెబుతారు.'మేం సాంకేతికతను అభివృద్ధి చేసే కేంద్రంలో ఉన్నాం. మా దగ్గర ప్రోగ్రాం డెవలప్‌మెంట్ కోసం అన్ని సౌకర్యాలూ ఉన్నాయి" అని ఆయన చెప్పారు."హార్డ్‌వేర్ అయినా, సాఫ్ట్‌వేర్ అయినా, మేం ఏ ప్రోగ్రాం డెవలప్ చేస్తే, అది రేపు ప్రపంచమంతా వ్యాపిస్తుంది. మనకు ఏది అవసరమైనా, ఆ వస్తువు షెంజెన్‌లో లభిస్తుంది"

**ఎలక్ట్రానిక్స్ మార్కెట్**

షెంజెన్‌లోని ప్రముఖ హువా ఛియాంగ్ బే మార్కెట్ లాంటి ప్రాంతాల్లో అన్ని రకాల ఎలక్ట్రానిక్ పరికరాలూ లభిస్తాయి.బహుళ అంతస్తుల ఎయిర్ కండిషన్డ్ మార్కెట్ లోపలంతా ఎలక్ట్రానిక్ వస్తువులు నిండిపోయి ఉంటాయి.మొబైల్, డ్రోన్, చిప్స్, కంపొనెంట్, ఇలా మనలో బేరసారాలు ఆడే నైపుణ్యం ఉంటే, చాలా వస్తువులు చౌకగా కొనుగోలు చేయవచ్చు. షెంజెన్‌లో ఇలాంటి మార్కెట్లు చాలా ఉన్నాయి.

గణాంకాల ప్రకారం షెంజెన్ ఆర్థిక వ్యవస్థ 1979లో సుమారు 30 మిలియన్ డాలర్లు ఉండేది. అయితే 2016లో అది 256 మిలియన్ డాలర్లకు చేరింది.అందుకే, భారతదేశానికి చెందిన లావా కంపెనీ కూడా 2009లో తన మొబైల్, టాబ్లెట్, ఫీచర్ ఫోన్ లాంటి ఉత్పత్తుల డిజైన్, మానుఫాక్చరింగ్ కోసం ఇక్కడ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ తెరిచింది.షెంజెన్ నగరాన్ని బేస్‌గా చేసుకున్న లావా కంపెనీ బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, మధ్యప్రాచ్యం, మెక్సికో, ఈజిప్ట్, ఆఫ్రికా లాంటి మార్కెట్లలో తమ ఉత్పత్తులను విక్రయిస్తోంది. అక్కడ కార్మికులకు మధ్యాహ్నం ఒక గంట విశ్రాంతి తీసుకోవడానికి మంచాలు ఉంటాయి. మార్కెట్లో మెషినరీ లేదా విడిభాగాలు తక్కువ ధరలో దొరుకుతాయి. కంపొనెంట్ సప్లయర్స్ చాలా మంది ఉంటారు. షెంజెన్ ఆర్థిక సంపదకు ఒక ముఖ్యమైన కారణం ప్రభుత్వ సబ్సిడీ లేదా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టే వెంచర్ కేపిటలిస్ట్.స్మార్ట్ హెడ్‌లైట్, బిల్ట్-ఇన్ స్పీకర్ లాంటి సౌకర్యాలను అమర్చిన హెల్మెట్ తయారు చేసిన లివల్ వ్యవస్థాపకుడు బ్రయాన్ ఝుంగ్ నాలుగేళ్ల క్రితం తన సంస్థను ప్రారంభించడానికి షెంజెన్ నగరాన్ని ఎంచుకున్నాడు. ఆయన 1994లో మొదటిసారి ఇక్కడికి వచ్చారు.'అప్పుడు ఇది శుభ్రంగా ఉండే ఒక చిన్న నగరంలా ఉండేది. అప్పట్లో రెండు నెలలకు ఒకసారి కారు కడగాల్సి వచ్చేది. అప్పుడు నాకు నెలకు 600 యువాన్(సుమారు 6 వేల రూపాయలు) ఇచ్చేవారు. ఇప్పుడు ఆ డబ్బుతో షెంజెన్‌లో అద్దెకు ఉండడానికి ఇల్లు కూడా దొరకదు". అన్నారు ఝుంగ్

ప్రభుత్వం రీసెర్చ్, పేటెంట్, ట్రేడ్ మార్క్ కోసం లివల్‌కు 25 మిలియన్ యవాన్ ఇచ్చింది. నిధుల సాయంతో ఆ కంపెనీ ప్రపంచంలోని చాలా దేశాల్లో తన వ్యాపారం విస్తరించింది.'షెంజెన్‌లో కొత్త ఆవిష్కరణలు చేసే స్టార్టప్స్‌కు ప్రోత్సాహం లభిస్తుంది. కంపెనీ వేగంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తుంది. మేం చైనాలో, ప్రపంచవ్యాప్తంగా 170 పేటెంట్ల కోసం దరఖాస్తు చేశాం. ఒక స్టార్టప్ కోసం అన్ని నిధులు ఖర్చు చేయడం అంటే అంత సులభం కాదు" అని ఝుంగ్ అంటారు.గత 40 ఏళ్లలో గ్రామం నుంచి పవర్ హౌస్ నగరంగా మారడానికి షెంజెన్ తనకు అందిన ప్రతి అవకాశాన్నీ చక్కగా వినియోగించుకుంది. విశ్వనగరంగా వెలుగొందింది. అందుకు 40ఏళ్ల సమయం తీసుకుంది.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : rajadhanivartalu1@gmail.com